Bhavani Publication Trust
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
ప్రజా TV PRAJA TELEVISION The People's Favour
మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి 8309979541
ప్రజా టెలివిజన్ తాజా వార్తలు, అప్‌డేట్, లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 124 | హైదరాబాద్ | గురువారం 26 మార్చి 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-
Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR



## దృఢ సంకల్పంతో సంస్కరణలు పూర్తి

**బడ్జెట్‌లో మధ్య తరగతికి, ఎంఎస్‌ఎంఈలకు ప్రోత్సాహకాలు**

**లోక్‌సభలో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడి**

న్యూఢిల్లీ: 2016-17 కేంద్ర బడ్జెట్‌లో మధ్యతరగతి ప్రజల సంక్షేమంతో పాటు సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల(ఎంఎస్‌ఎంఈ) కోసం అనే ప్రోత్సాహకర చర్యలు తీసుకున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. సంస్కరణలను తప్పనిసరి పరిస్థితుల వల్ల కాకుండా.. దృఢ సంకల్పంతో, పూర్తి స్పష్టతతో ముందుకు తీసుకెళ్తున్నట్లు

- మిగతా 2వ పేజీలో



# బంకులు.. బారులు

**కొరత భయంతో బంకుల వద్ద బారులు తీరుతున్న వాహనదారులు**

- కొన్నిచోట్ల యాజమాన్యాల 'నో స్టాక్' బోర్డులు
- పశ్చిమాసియాలో యుద్ధం నేపథ్యంలో ఆందోళన
- సోషల్ మీడియా వార్తలు.. బంకుల్లో పడిగాపులు
- అవసరం లేకున్నా ట్యాంకులు నింపుకుంటున్న వైనం
- హైదరాబాద్‌లో ట్రాఫిక్ జామ్‌లు
- చమురు కొరత లేదు, పుష్కలంగా
- నిల్వలు, నిరాటంకంగా సరఫరా: ప్రభుత్వం
- 2కోట్ల లీటర్ల పెట్రోల్ నిల్వలు: పౌరసరఫరాల శాఖ
- కంపెనీలు, డీలర్లదీ అదే మాట
- పట్టించుకోని ప్రజలు.. నో స్టాక్ బోర్డులతో బెంబేలు

**హైదరాబాద్, మార్చి 25 (ప్రజాతీర్పు) :**
ఇంధనం సెగ రాష్ట్రంలోని వాహనదారులను ఇబ్బందులకు గురి చేస్తోంది. ఆయిల్ కొరత వార్తలు వారిని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. అయితే దేశంలో ఎక్కడా చమురు కొరత లేదని కేంద్రం స్పష్టం చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇదే విషయం పదేపదే చెబుతోంది. ఆయిల్ కంపెనీలు సైతం సరిపడా డీజిల్, పెట్రోల్ నిల్వలున్నాయని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రకటనలిస్తు న్నాయి. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది. హైదరాబాద్ మహా నగరంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా గత 3 రోజులుగా పెట్రోల్ బంకుల వద్ద వాహనదారులు బారులుతీరి కన్పిస్తు న్నారు. గంటలకొద్దీ పడిగాపులు పడుతున్నారు. కార్లు, ద్విచక్ర వాహనాలు కిక్కిరిసి ఉంటున్నాయి. కొన్ని బంకులు నిరాటంకంగా పని చేస్తుంటే..

- మిగతా 2వ పేజీలో



## ఎవరో ఎందుకు? నువ్వే పోటీ చెయ్!

**నాపై సిద్దిపేటలో పోటీచేయాలని రేవంత్‌ను ఆహ్వానిస్తున్నా: హరీశ్**

**తలకిందులుగా తపస్సు చేసినా రేవంత్ మళ్లీ సీఎం కాలేడు**

**ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గెలిచేది బీఆర్ఎస్సే, సీఎం కేసీఆరే**

**నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్లతో లాభమే**

**బీఆర్ఎస్‌లో జీవన్‌రెడ్డి చేరికపై వేచిచూడండి..**

**హైదరాబాద్, మార్చి 25 (ప్రజాతీర్పు) :**
వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సిద్దిపేటలో పోటీ చేసి గెలిచే వారికి మంత్రి పదవి ఇస్తానంటూ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై శాసనసభలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు స్పందించారు. 'ఎవరో ఎందుకు.. నువ్వే పోటీచెయ్.. సిద్దిపేటలో నా మీద పోటీ చేయాల్సిందిగా

- మిగతా 2వ పేజీలో



## ఇంధన కొరత లేదు

**దేశంలో ఇంధన కొరత లేదు**

**ఇప్పటికే 4 భారతీయ నౌకలు హోర్ముజ్‌ను దాటాయి**

**త్వరలో మరిన్ని నౌకలు రాబోతున్నాయి**

**అఖిలపక్ష సమావేశంలో కేంద్రం వెల్లడి**

**పార్లమెంటులో సమగ్రంగా చర్చించాలి: కాంగ్రెస్**

న్యూఢిల్లీ, మార్చి 25 : దేశంలో పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ కొరత లేదని, వీటి సరఫరా పూర్తిగా నియంత్రణలోనే ఉందని కేంద్రం స్పష్టం చేసింది. ఇప్పటికే నాలుగు భారతీయ నౌకలు హోర్ముజ్ జలసంధిని దాటాయని, త్వరలో మరిన్ని నౌకలు రాబోతున్నాయని పేర్కొంది. ఇతర దేశాల నౌకలు ఆ మార్గాన్ని దాటలేని క్లిష్ట పరిస్థితుల్లో.. ఇది భారత్‌కు విజయమని అభివర్ణించింది. పశ్చిమాసియా పరిస్థితిపై కేంద్రం బుధవారం సాయంత్రం పార్లమెంట్ హౌస్ ప్రాంగణంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం

- మిగతా 2వ పేజీలో

## నేతన్నలను ఆదుకోవాలి

**విద్యుత్ బకాయిలు, సర్‌ఛార్జీలు రద్దు చేయాలి**

**భట్టి, తుమ్మలకు కేటీఆర్ వినతి**



హైదరాబాద్: విద్యుత్ సంక్షోభంతో ఇబ్బంది పడుతున్న నేత కార్మికులను ఆదుకోవాలని సిరిసిల్ల ఎమ్మెల్యే, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్.. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావులకు విజ్ఞప్తి చేశారు. సిరిసిల్ల పవర్‌లూమ్ యూనిట్లపై ఉన్న విద్యుత్ బకాయిలు, సర్‌ఛార్జిలను మాఫీ చేయాలని అభ్యర్థించారు. బుధవారం శాసనసభ ప్రాంగణంలో ఆయన మంత్రులను కలిసి వినతిపత్రం అందించారు. "భారాస ప్రభుత్వ హయాంలో 25 హెచ్‌పీ వరకు విద్యుత్ సబ్సిడీ పెంచడం వల్ల పరిశ్రమ నిలదొక్కుకుంది. ఇప్పుడు విద్యుత్ అధికారులు 2016 నుంచి 2024 వరకు సుమారు 127 ఎస్‌ఎస్‌ఐ యూనిట్లపై రూ.19 కోట్ల బ్యాక్ బిల్లింగ్ భారం మోపారు. అది సర్‌ఛార్జిలతో కలిపి రూ.38 కోట్లకు చేరింది. ఈ బకాయిలు చెల్లించలేక అనేక యూనిట్లు మూతపడటంతో పాటు ఆర్థిక ఇబ్బందులతో 13 మంది కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించాలి. మానవీయ కోణంలో విద్యుత్ భారాన్ని రద్దు చేసి తెలంగాణ నేతన్నలను అదుకోవాలి" అని కేటీఆర్ కోరారు. కేటీఆర్‌తోపాటు మాజీ మంత్రి ఎల్.రమణ కూడా ఉన్నారు.



## ఇరాన్‌కు అమెరికా 15 షరతులు





**హోర్ముజ్ జలసంధిని తెరవాలి**

**ఇకపై ఎప్పటికీ అణ్వాయుధాలను ఇరాన్ అభివృద్ధి చేయొద్దు**

**యురేనియం నిల్వల్లో 60 శాతాన్ని అప్పజెప్పాలన్న ట్రంప్**

**కాల్పుల నిలిపివేత ప్లాన్‌ను ఇరాన్‌కు పంపిన అగ్రరాజ్యం**

వాషింగ్టన్, మార్చి 25: అమెరికా ఇరాన్ మధ్య యుద్ధం మరో కొత్త మలుపు తీసుకుంది. పశ్చిమాసియాలో భారీ సైనిక బలగాల పెంపునకు సిద్ధమవుతు న్న అమెరికా.. మరోవైపు పాకిస్థాన్ ద్వారా ఇరాన్‌కు పదిహేను కీలక ప్రతిపాదనలతో కూడిన ప్రణాళికను పంపింది. అమెరికా కొనసాగిస్తున్న ఈ దౌత్యపరమైన ప్రయత్నంతో ఇజ్రాయెల్ విస్మయానికి గురైనట్టు తెలుస్తోంది. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలను నిలిపివేసే ప్రయత్నంలో భా గంగా అమెరికా కీలక

- మిగతా 2వ పేజీలో



## కొత్త పీజీ వైద్య కళాశాలలు

**వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర**

**మహేశ్వరం వైద్యకళాశాల ఎల్బీనగర్‌కు తరలింపు**

**ప్రతి 25 కి.మీ.ల పరిధిలో ఒక డయాలసిస్ కేంద్రం**

**రహదారులపై ప్రతి 35 కి.మీ.కు ఒక ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు**

-2లో

## కాంగ్రెస్‌కు జీవన్‌రెడ్డి గుడ్‌బై

**ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేకు రాజీనామా లేఖ..**

**నాలుగు దశాబ్దాల ప్రయాణానికి సెలవు**

- రేవంత్ ప్లాన్ ప్రకారం పార్టీలో చేరి
- సీఎం అయ్యిండు: జీవన్‌రెడ్డి
- పార్టీని సొంత ఆస్తిగా భావిస్తున్నాడు
- ఎంత మందిని తొక్కుతారు?
- చంద్రబాబు, కేసీఆర్‌నే ఎదిరించా.. ఇక రేవంత్‌తోనే పోరాటం

-2లో



# ఇరాన్‌కు అమెరికా 15 షరతులు

(మొదటి పేజీ తరువాయి)

నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఇరాన్‌కు 15 సూత్రాలతో కూడి న వివరణాత్మక కాల్పుల విరమణ ప్రతిపాదనను పంపినట్లు తెలుస్తోంది. పలు అంత ర్జాతీయ మీడియా కథనాల ప్రకారం.. ఈ ప్రణాళికను పాకిస్థాన్‌కు చెందిన మధ్యవర్తుల ద్వారా అందించారని తెలుస్తోంది. వాషింగ్టన్, టెహ్రాన్ మధ్య కొత్త చర్చలకు ఆతిథ్యమిచ్చేందుకు కూడా పాకిస్థాన్ ముం దుకొచ్చింది. పశ్చిమాసియా ప్రాంతాల్లో ఇప్పటికే మోహరించిన సుమారు 50వేల మంది సిబ్బందికి తోడు మరో వెయ్యి మంది సైనికులను పంపేందుకు యూఎస్ సైన్యం సన్నద్ధమవుతున్న తరుణంలో ఈ దౌత్యపరమైన చర్య చోటుచేసుకుంది. కాల్పుల విరమణ ప్రతిపాదనలతో పాటు 2 మెరైన్ ఎక్స్‌పెడిషనరీ యూనిట్లను కూడా పశ్చిమాసియాకు పంపుతోంది అమెరికా. ఇవి సుమారు 5వేల మంది మెరైన్లు సహా వేల మంది సైనికులను తీసుకువస్తాయి. మరోవైపు.. ఇరాన్‌పై తమ సైనిక ఒత్తిడిని కొనసాగించాలని అమెరికాను పట్టుబడుతున్న ఇజ్రాయెల్‌కు అమెరికా చర్యలు తీవ్ర విస్మయానికి గురిచేస్తున్నాయి. ఈ రీతిలో వాషింగ్టన్ కాల్పుల విరమణ ప్రణాళికను ముందుకు తెస్తుందని ఇజ్రాయెల్ ఊహించలేదని మీడియా కథనాలు నివేదిస్తున్నాయి. ఈ కింద పేర్కొన్న పలు కీలక ప్రతిపాదనలతో కూడిన కాల్పుల విరమణ ప్రణాళికను ఇరాన్‌కు అమెరికా పంపినట్టు తెలుస్తుంది.

### అమెరికా షరతులివే..

యుద్ధాన్ని ముగించేందుకు కఠినమైన షరతులను విధిస్తూ ట్రంప్ ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది. అందులో యురేని యం శుద్ధిని నిలిపివేయడం, హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తిరిగి తెరవడం సహా అమె రికా, ఇజ్రాయెల్ ప్రకటించిన యుద్ధ లక్ష్యాలకు అనుగుణంగా ఉండేలా కీలక చర్యలు ఇందులో ఉన్నాయి.

ఇరాన్ తన ప్రస్తుత అణు సామర్థ్యాలను విచ్ఛిన్నం చేయడం. ఇరాన్ ఇకపై ఎప్పటికీ అణ్వాయుధాలను అభివృద్ధి చేయబోమని హామీ ఇవ్వడం. ఇరాన్ భూభాగంలో యురేనియం సుసంపన్నం చేయడానికి అనుమతించకపోవడం. సుమారు 450 కిలోల యురేనియం నిల్వలో 60 శాతాన్ని అంతర్జాతీయ అణుశక్తి సంస్థకు అప్పగించడం. నతాంజ్, ఇస్ఫహాన్, ఫోర్డోలోని అణు కేంద్రాలను కూల్చివేయాలి. ఇరాన్ వ్యాప్తంగా ఐఏఈఏకు పూర్తి పారదర్శకత కల్పించాలి. ఇరాన్ తన ప్రాంతీయ మధ్యవర్తిత్వ కార్యకలాపాలను నిలిపివేయాలి. మిత్రపక్ష మిలీషియాలకు మద్దతును నిలిపివేయాలి. హోర్ముజ్ జలసంధిని ప్రపంచవ్యాప్త రవాణాకు తెరిచి ఉంచాలి. ఇరాన్ క్షిపణి పరిధిని, పరిమాణాలను పరిమితం చేయాలి. భవిష్యత్తులో క్షిపణి వినియోగం కచ్చితంగా ఆత్మరక్షణకు మాత్రమే వినియో గించాలి.

# ఎవరో ఎందుకు? నువ్వే పోటీ చెయ్!

(మొదటి పేజీ తరువాయి)

రేవంత్‌రెడ్డిని ఆహ్వానిస్తున్నా'అని వ్యాఖ్యానించారు. రేవంత్ తలకిందులుగా తపస్సు చేసినా తిరిగి సీఎం కాలేడన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని, కేసీఆర్ సీఎం అవుతారని జోస్యం చెప్పారు. రేవంత్ పనితనం చూసి ఓటు వేసేందుకు రాష్ట్రంలో ఏ ఒక్క వర్గం సిద్ధంగా లేదని దుయ్యబట్టారు. శాసనసభ లాబీలోని ప్రతిపక్ష నేత కార్యాలయంలో హరీశ్‌రావు బుధవారం మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు.

### జీవన్‌రెడ్డి చేరికపై వేచిచూడండి

మాజీ మంత్రి జీవన్‌రెడ్డి రాజీనామా, బీఆర్ఎస్‌లో చేరికకు సంబంధించి స్పందిస్తూ 'వేచి చూడండి.. కొన్ని చెప్తే బాగుండవు.. చూస్తేనే బాగుంటాయి'అని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. 'అసెంబ్లీ, పార్లమెంటు నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్లను స్వాగతిస్తాం. మహిళా రిజర్వేషన్లపై గతంలోనే బీఆర్ఎస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసింది. దక్షిణాది రాష్ట్రాలపై ఉత్తరాదికి ఎప్పుడూ చిన్నచూపే ఉంటుంది. దక్షిణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణ పాటించి, ప్రగతి దిశగా పనిచేస్తూ నష్టపోతున్నాయి'అని హరీశ్‌రావు చెప్పారు. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించే ప్రైవేటు మెంబర్ బిల్లుపై స్పీకర్‌ను మరోమారు కలుస్తామన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో చర్చించేందుకు తాము 15 అంశాలు ప్రతిపాదించినా ఒక్కటీ పరిగణనలోకి తీసుకోలేదని మండిపడ్డారు. 'కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 16 నోటిఫికేషన్ల ద్వారా 50,785 ఉద్యోగాలు నోటిఫై చేసి 16,978 మాత్రమే భర్తీ చేసినట్లు ఒప్పుకుంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 36 సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేసి తొమ్మిదింటికి మాత్రమే అధ్యక్షులను నియమించింది. 17 బోర్డులకు కనీసం కార్యాలయాలు కూడా లేవు'అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై చర్చించేందుకు అసెంబ్లీ సమావేశాలు మరో వారం రోజులు పొడిగించాలని డిమాండ్ చేశారు.

# ఇంధన కొరత లేదు

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించింది. ఇరాన్–ఇజ్రాయెల్ యుద్ధం వల్ల భారత్‌కు ఎదురయ్యే సవాళ్లు, వాటిని ఎదుర్కోవడానికి సిద్ధం చేసిన కార్యాచరణను ప్రభుత్వం వివరించింది. దేశంలో పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ నిల్వలు పుష్కలంగా ఉన్నాయని, సామాన్యులపై ఎలాంటి భారం పడకుండా చూస్తామని భరోసా కల్పించే ప్రయత్నం చేసింది. పశ్చిమాసియాలో యుద్ధం ఎంతకాలం కొనసాగుతుందనే దానిపై అనిశ్చితి ఉన్నప్పటికీ భారత్ అన్ని రకాలుగా సిద్ధంగా ఉందని స్పష్టం చేసింది. పాకిస్థాన్‌లాగా భారత్ దళారీ (మధ్యవర్తిత్వం చేసే) దేశం కాదని విదేశాంగ మంత్రి జైశంకర్ అన్నారు. అమెరికా–ఇరాన్ మధ్య చర్చలకు మధ్యవర్తిత్వం వహించడంలో పాకిస్థాన్ పాత్రపై విపక్షాలు ఆందోళన వ్యక్తం చేయగా ఆయన ఈ వ్యాఖ్య చేశారు. భారత్ దౌత్యపరమైన ప్రయత్నాలను ఎంతో చురుగ్గా చేస్తోందన్నారు. ఇంధనం, ఎరువులు, సరుకులకు ఎలాంటి ఇబ్బందీలేదని పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగ్ పూరి చెప్పారు. కాగా, దేశంలో ఇంధన పరిస్థితి స్థిరంగానే ఉందన్న ప్రభుత్వ వివరణతో తాము ఏకీభవించడం లేదని కాంగ్రెస్ ఎంపీ తారిఖ్ అన్వర్ తెలిపారు. అఖిలపక్ష భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పశ్చిమాసియా సంక్షోభంపై పార్లమెంటు ఉభయసభల్లోనూ సమగ్ర చర్చ జరగాలని, కానీ ఈ అంశంపై ప్రభుత్వం సరైన హామీ ఇవ్వలేదని చెప్పారు.

### ఆ ప్రచారాలు నమ్మొద్దు: చమురు సంస్థలు

దేశంలో ఎక్కడా పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ (ఎల్పీజీ) కొరత లేదని ప్రభుత్వ రంగ చమురు సంస్థలు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐవోసీఎల్), భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బీపీసీఎల్), హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పీసీఎల్) బుధవారం ప్రకటించాయి. తమ పరిధిలోని పెట్రోల్ బంకులు ఎప్పటిలాగే సాఫీగా పనిచేస్తున్నాయని, కొరత ఉందంటూ జరుగుతున్న ప్రచారాన్ని నమ్మొద్దని ప్రజలకు సూచించాయి. ప్రజలు ఆందోళనతో పెట్రోల్, డీజిల్, ఎల్పీజీని అతిగా కొనుగోలు చేయవద్దని కోరాయి.

### హోటళ్లలో ఎల్పీజీ చార్జీలు వేస్తే కఠిన చర్యలు

వంటగ్యాస్ కొరత పేరుతో కొన్ని హోటళ్లు, రెస్టారెంట్లలో వినియోగదారులపై ఎల్పీజీ చార్జీలు విధించటం చట్ట వ్యతిరేకమని కేంద్ర వినియోగదారుల రక్షణ సంస్థ (సీసీపీఏ) ప్రకటించింది. ఇలాంటి చార్జీలు విధించే హోటళ్లపై వినియోగదారుల రక్షణ చట్టం–2019 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. మెనూలో ప్రచురించిన ధరల ప్రకారమే వసూలు చేయాలని స్పష్టం చేసింది. పశ్చిమాసియాలో యుద్ధంతో ఎల్పీజీ సరఫరాలో అవాంతరాలు ఏర్పడుతున్న నేపథ్యంలో గ్యాస్ పైప్‌లైన్ నెట్‌వర్క్ వేగవంతానికి కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. పైపుడ్ నేచురల్ గ్యాస్ (పీఎన్‌జీ) అందుబాటులో ఉన్న చోట్ల 3 నెలల్లోపు దానికి మారకుంటే గృహ వినియోగదారులకు ఎల్పీజీ సిలిండర్ల సరఫరా నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసింది. వాటి ప్రకారం.. పైప్‌లైన్ గ్యాస్ అందుబాటులో ఉన్న చోట్ల, అధికారులు ఆ సమాచారం ఇచ్చిన తర్వాత కూడా గృహ వినియోగదారులు మూడు నెలల్లోగా ఆ సదుపాయాన్ని ఎంపిక చేసుకోకపోతే నోటీసులు ఇచ్చి తర్వాత ఎల్పీజీ సిలిండర్ల సరఫరా నిలిపివేస్తారు. పైప్‌లైన్ కనెక్షన్ ఇవ్వడంలో సాంకేతిక ఇబ్బందులు ఉన్నప్పుడు మాత్రమే ఎల్పీజీ సిలిండర్ల సరఫరా కొనసాగిస్తారు. దీనికి సంబంధిత అధికారి నుంచి నిరభ్యంతర పత్రం తీసుకోవాల్సి ఉంటుంది. పీఎన్‌జీ అయితే పైప్‌లైన్ ద్వారా నేరుగా వంటగదిలోకే వస్తుంది. పైప్‌లైన్ గ్యాస్ అనుమతులను వేగవంతం చేయడానికి, స్థిరమైన చార్జీలు ఉండేలా కూడా ప్రభుత్వం నిత్యావసర వస్తువుల చట్టం కింద ఆ ఆదేశాలు జారీ చేసింది. వాటి ప్రకారం.. పైప్‌లైన్ కనెక్షన్ కోసం నిర్ణీత కాలపరిమితిలోపు అధికారులు అన్ని అనుమతులూ ఇవ్వాలి. వారు విఫలమైతే అనుమతులు ఇచ్చినట్లే భావించాలి. అలాగే గృహ సముదాయాలకు పీఎన్‌జీ సౌకర్యాన్ని నియంత్రించే సంస్థలు 3 పనిదినాల్లో అనుమతులు ఇవ్వాలి. చివరి పీఎన్‌జీ కనెక్షన్‌ను 48 గంటల్లో ఇవ్వాలి.

# బంకులు.. బారులు



(మొదటి పేజీ తరువాయి)

కొన్నిచోట్ల మాత్రం బంకుల వద్ద నో స్టాక్ బోర్డులు కన్పిస్తున్నాయి. పశ్చిమాసియాలో యుద్ధం, చమురు, సహజ వాయువుల కొరత వార్తల నేపథ్యంలో ఈ నో స్టాక్ బోర్డులు ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నాయి. వాహనదారులు అవసరం ఉన్నా, లేకపోయినా డీజిల్, పెట్రోల్ ట్యాంక్ నిండా నింపుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. సాధారణంగా ఏరోజు కారోజు ఇంధనం నింపుకునే క్యాబ్ డ్రైవర్లు, ఇతర గిగ్ వర్కర్లు, సామాన్య ప్రజలు కూడా ఎంతో కొంత అదనంగా ట్యాంకు నింపుకోవాలని చూస్తుండటంతో తెరిచి ఉన్న బంకుల వద్ద క్యూలు పెరిగిపోతున్నాయి. కొందరు సీసాలు, పెద్దపెద్ద క్యాన్లు, డ్రమ్ముల్లో సైతం ఇంధనం నిల్వ చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో కొన్ని బంకులు మూతపడి కన్పిస్తుండటంతో వాహనదారుల్లో ఆందోళన రెట్టింపవుతోంది. బంకులు మూత పడి ఉండటానికి 'నో క్రెడిట్' సమస్య ప్రధాన కారణమని తెలుస్తుండగా..ప్రభుత్వాలు, ఆయిల్ కంపెనీల ప్రకటనలను పట్టించుకోకుండా ప్రజలు ఎక్కడ పెట్రోల్, డీజిల్ దొరుకుతోందో తెలుసుకొని మరీ కొనుగోళ్లు చేస్తుండటంతో తెరిచి ఉన్న బంకులు కిక్కిరిసిపోయి కన్పిస్తున్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

### సోమవారం నుంచే..

పశ్చిమాసియాలో యుద్ధం ఎప్పుడో మొదలైనా.. సోమవారం సాయంత్రం నుంచే బంకుల వద్ద డీజిల్, పెట్రోల్ కోసం వాహనదారులు క్యూలు కట్టడం ప్రారంభించారు. ఆ ఫొటోలు టీవీలు, సోషల్ మీడియాలో ప్రసారం కావడంతో చమురు కొరతపై భయాందోళనలు మొదలయ్యాయి. బంకులన్నీ వాహనదారులతో నిండిపోవడం మొదలయ్యింది. మంగళ, బుధవారాల్లో కూడా ఇదే పరిస్థితి కొనసాగింది.

### భారీగా పెరిగిన డిమాండ్

ఇంధన కంపెనీల లెక్కల ప్రకారం రాష్ట్రంలోని సుమారు 3,600 పెట్రోల్ బంకులకు సాధారణంగా రోజుకు సగటున 13,752 కిలోలీటర్ల ఇంధనం అవసరం ఉంటుంది. తదనుగుణంగా ఆయిల్ కంపెనీలు సగటున 14,729 కిలోలీటర్లు సరఫరా చేసేవి. కానీ ప్రస్తుత డిమాండ్ ఒక్కసారిగా 17,246 కిలోలీటర్లకు చేరింది. దీనికి అనుగుణంగా ఆయిల్ కంపెనీలు కూడా సరఫరాను 17,898 కిలోలీటర్లకు పెంచినట్లు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. కానీ ఇప్పటికీ కొన్ని బంకులు నోస్టాక్ బోర్డులతో మూతపడి కన్పిస్తున్నాయి. మరికొన్ని బంకులు వాహనాలతో కిక్కిరిసి ఉంటున్నాయి. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో రెండు రోజుల్లో రెట్టింపు స్థాయిలో పెట్రోల్ విక్రయాలు పెరిగినట్లు అధికారిక గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ నెల 22న 3,024 కిలోలీటర్ల ఇంధనం విక్రయాలు జరగ్గా, 23న ఇది రెట్టింపై 6,400 కిలోలీటర్లకు చేరుకుంది.

### వచ్చిన స్టాక్ వచ్చినట్టు ఖాళీ

హైదరాబాద్, రంగారెడ్డితో పాటు మహబూబ్‌నగర్, కరీంనగర్, నిజామాబాద్, నల్లగొండ ఉమ్మడి జిల్లాల్లో కూడా ఇంధనానికి అగచాట్లు ఎదురవుతున్నాయి. పరిశ్రమలు, రవాణా ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో డీజిల్ వినియోగం గణనీయంగా పెరిగింది. వినియోగం పెరగడంతో ఉదయం వచ్చిన స్టాక్ అదే రోజు ఖాళీ అవుతోంది. దీంతో పలు పెట్రోల్ బంకులు మధ్యాహ్న?ననికే 'నో స్టాక్' బోర్డులు పెట్టేస్తున్నాయి.

### హైదరాబాద్‌లో ట్రాఫిక్ జామ్‌లు

హైదరాబాద్ నగరంలో పరిస్థితి మరింత తీవ్రంగా ఉంది. ఉదయం నుంచే వాహనదారులు బంకుల వద్దకు చేరుకోవడంతో ప్రధాన రహదారులపై ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. దీంతో పోలీసులు రంగంలోకి దిగాల్సి వస్తోంది. ఐటీ కారిడార్‌లోని మాదాపూర్, గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డి?రస్టిక్ట్ ప్రాంతాల్లోని పెట్రోల్ బంకులన్నీ బుధవారం ఉదయం నుంచే వాహనదారులతో నిండిపోగా, ట్రాఫిక్ పోలీసులు రంగ ప్రవేశం చేశారు. గచ్చిబౌలిలోని ప్యారడైజ్ వద్ద ఉన్న పెట్రోల్ బంక్‌ను పోలీసులే మూసివేయించినట్లు ఖాన్ అనే వైద్యుడు 'సాక్షి'కి తెలిపారు. కొన్ని బంకుల వద్ద గంటల తరబడి వేచి చూసిన తర్వాత స్టాక్ అయిపోయిందని చెబుతున్న పరిస్థితి ఉంది. దీంతో సాధారణ ప్రజలతో పాటు హైదరాబాద్ నగరంలో వేల సంఖ్యలో ఉన్న ఆన్‌లైన్‌లో ఆహారం, నిత్యావసరాలు, ఇతర వస్తువులు చేరవేసే కార్మికులు, ఉబర్, రాపిడోల వంటి ద్వారా సేవలందించే క్యాబ్ డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలు జిల్లాల్లో సైతం వాహనదారుల్లో ఆందోళన కొనసాగుతోంది.

### క్యాన్లలో పెట్రోల్‌తో ప్రమాదం

డీజిల్, పెట్రోల్ కొరత లేదంటున్న ప్రభుత్వాలు, ఆయిల్ కంపెనీలు..ఈ విషయంతో పాటు వాస్తవ పరిస్థితులపై ప్రజలకు అవగాహన కల్పించాలని, వారు ఇబ్బందులు పడకుండా చూడాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. క్యాన్లలో పెట్రోల్ పోయవద్దని బంకుల యజమానులకు అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు కూడా కేవలం అవసరమైన మేరకే ఇంధనాన్ని కొనుగోలు చేయాలని, క్యాన్లలో నిల్వ ఉంచుకోవడం ప్రమాదకరం, చట్ట విరుద్ధం అని పేర్కొంటున్నారు.

### నో క్రెడిట్..అడ్వాన్స్ పేమెంట్‌తో అసలు సమస్య!

రాష్ట్రంలో ఇంధనం కొరత లేదని ఆయిల్ కంపెనీలు చెబుతున్నాయి. ఇక డీలర్లు కూడా సంక్షోభానికి కారణం కొరత కాదని, ఆయిల్ కంపెనీలు తీసుకొచ్చిన కొత్త నిబంధనలేనని పేర్కొంటుండటం గమనార్హం. వారి కథనం ప్రకారం.. పశ్చిమాసియాలో యుద్ధం నేపథ్యంలో.. గతంలో ఉన్న 'క్రెడిట్' సౌకర్యాన్ని రద్దు చేసి, 'అడ్వాన్స్ పేమెంట్' పద్ధతిని అమలు చేస్తుండటంతో బంకుల యజమానులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరోవైపు లక్షల్లో పేరుకు పోయిన పాత బకాయిలు కూడా సమస్య తీవ్రతకు కారణమవుతున్నట్లు తెలిసింది. పాత బకాయిలు చెల్లిస్తేనే కొత్త స్టాక్ ఇస్తామన్న కంపెనీల నిబంధనతో పలు బంకులు ఆర్డర్లు ఇవ్వలేకపోతున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలోనే బంకులు మూత పడుతున్నాయి. నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. ఇది చూసి తెరిచి ఉన్న బంకులకు వాహనదారులు రెండు, మూడు రెట్ల ఎక్కువ సంఖ్యలో పోటెత్తుతుండటంతో..క్రెడిట్, ఇతర సమస్యల్లేని ఆ బంకుల్లో స్టాక్ గంటల్లోనే ఖాళీ అవుతోంది.

### పెట్రోల్, డీజిల్ కొరత లేదు: పౌరసరఫరాల శాఖ కమిషనర్

'రాష్ట్రంలో ఎక్కడా పెట్రోల్, డీజిల్ కొరత లేదు. రాష్ట్రంలో ఇప్పటికీ సుమారు 20 వేల కిలోలీటర్ల పెట్రోల్ అందుబాటులో ఉంది. సరఫరా వ్యవస్థలో కూడా ఎలాంటి అంతరాయం లేదు. మంగళవారం ఒక్కరోజే 1,500 పెట్రోల్, డీజిల్ ట్యాంకర్లను పంపించాం. వాహనదారులు అనవసరంగా ఎక్కువ పెట్రోల్ నిల్వ చేసుకోవద్దు..' అని పౌరసరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర స్పష్టం చేశారు. ప్రజలు భయాందోళనలకు గురికావాల్సిన అవసరం ఎంతమాత్రం లేదని, అవసరం లేకుండా ఆయిల్ కొనుగోలు చేయవద్దని (ప్యానిక్ కొనుగోళ్లు) మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సూచించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆయిల్ కంపెనీల ప్రతినిధులు, పౌరసరఫరాల శాఖ అధికారులతో ఇంధన నిల్వలపై సమీక్ష జరిపారు.

### తప్పుడు ప్రచారం నమ్మొద్దు: హైదరాబాద్ సీపీ

'హైదరాబాద్‌లో ఇంధనం కొరత లేదు. తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దు. నగరంలో దాదాపు 60 రోజులకు సరిపడా పెట్రోల్, డీజిల్ నిల్వలు అందుబాటులో ఉన్నాయి. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదు. నగర వ్యాప్తంగా చమురు సరఫరా నిరాటంకంగా కొనసాగుతోంది. అవసరానికి మించి కొనుగోలు చేయొద్దు. కేవలం వదంతుల వల్లే రద్దీ ఏర్పడుతోంది..' అని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ స్పష్టం చేశారు. ఎవరైనా కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తప్పవని హైదరాబాద్ కలెక్టర్ హరిచందన హెచ్చరించారు. నగరంలో తాజా పరిస్థితిపై బుధవారం టీజీసీసీసీలో వారు సమీక్ష జరిపారు.

### అవసరానికి మించి కొనుగోళ్లతో స్టాక్ ఖాళీ: డీలర్ల సంఘం

'ఇంధన కొరత అంటూ తప్పుడు వార్తలు ప్రచారం చేస్తుండటంతో వాహనదారులు పెట్రోల్ బంకుల వద్ద క్యూలు కడుతున్నారు. మళ్లీ ఆయిల్ దొరుకుతుందో లేదో అని అవసరానికి మించి కొనుగోలు చేస్తున్నారు. దీంతో స్టాక్ త్వరగా అయిపోతోంది. ప్రజలు వదంతులు నమ్మొద్దు. ప్యానిక్ కొనుగోళ్లు నిలిపివేయాలి.

# కాంగ్రెస్‌కు జీవన్‌రెడ్డి గుడ్‌బై

### ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేకు రాజీనామా లేఖ

### రేవంత్ ప్లాన్ ప్రకారం పార్టీలో చేరి సీఎం అయ్యిండు: జీవన్‌రెడ్డి

జగిత్యాల: కాంగ్రెస్‌లో నాలుగు దశాబ్దాలపాటు ఉన్న మాజీమంత్రి జీవన్‌రెడ్డి ఆ పార్టీకి గుడ్‌బై చెప్పారు. బుధవారం జగిత్యాల జిల్లాకేంద్రంలోని బండారి గార్డెన్స్‌లో అభిమానులు, నాయకులు, కార్యకర్తల మధ్య రాజీనామా చేశారు. ఆ లేఖను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ తనదనే ధోరణిలో రేవంత్ మాట్లాడుతున్నారని, అడ్డొస్తే తొక్కుతా అంటున్నారని, ఎంతమందిని తొక్కుతారని ప్రశ్నించారు. ఏదో ఒకరోజు అందుకు ముగింపు తప్పదన్నారు. ఆ ముగింపు జగిత్యాల నుంచే ప్రారంభమవుతుందన్నారు. తాను ఎదగకుండా అణగదొక్కాలన్నదే రేవంత్‌రెడ్డి ఆలోచన అని, అయినప్పటికీ ఎదిరించి పోరాటం చేయడం తనకేం కొత్త కాదని తెలిపారు. కేసీఆర్, చంద్రబాబు వంటి వారితోనే పోరాటం చేశానని, ఇక నుంచి రేవంత్‌పైనే తన పోరాటమని వ్యాఖ్యానించారు. రేవంత్‌కు ఎదిరించే వారు వద్దని, రాహుల్‌గాంధీ ఆలోచనలకు అనుగుణంగా నడిచే వారిని అణగదొక్కుతున్నారని జీవన్‌రెడ్డి చెప్పారు. ముఖ్యాంశాలు ఆయన మాటల్లోనే... నేను 1984లో కాంగ్రెస్‌లో చేరిన. పార్టీతో నాకు 40 ఏళ్ల అనుబంధం ఉంది. అలాంటి అనుబంధాన్ని వదులుకోవాలని ఎవరూ కోరుకోరు. జరిగిన అవమానాలతో విధిలేని పరిస్థితుల్లో పార్టీని వీడుతున్నా. స్థానిక సంస్థల్లో ఒక సమయంలో కాంగ్రెస్ నుంచి పోటీ చేయడానికి ఎవరూ ముందుకు రాకపోతే ఒంటరిగా గెలిపించా. కాంగ్రెస్ కార్యకర్తలపై దౌర్జన్యం చేసిన వారికే మళ్లీ పార్టీలో స్థానం కల్పించారు. విధిలేని పరిస్థితుల్లో ఎమ్మెల్యేలను చేర్చుకున్నామని, మీ హక్కులకు భంగం కలగనివ్వబోమని కేసీ వేణుగోపాల్, మంత్రులు శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ హామీ ఇచ్చారు. అయినప్పటికీ మార్కెట్ కమిటీ చైర్మన్ల నియామకంలో జాప్యం చేశారు.

### వేం నరేందర్‌రెడ్డి ఎవరు?

అసలు వేం నరేందర్‌రెడ్డి ఎవరు..? ఆయన పార్టీకి ఏం చేశారు..? చిన్నారెడ్డి వంటి సీనియర్ నాయకులకు జరిగిన అన్యాయానికి ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచన దిశగా తీసుకొచ్చారు. సీనియర్లను గౌరవించడం లేదు. అణగదొక్కాలని ప్రయత్నిస్తున్నారు. వేం నరేందర్‌రెడ్డి ప్రభుత్వానికి ఏం సలహాలు ఇచ్చారో చెప్పాలి. ఇంకెంత కాలం అవమానాలు, మానసిక క్షోభ అనే ఉద్దేశంతోనే పార్టీని వీడుతున్నా. విధిలేని పరిస్థితుల్లో ఈ నిర్ణయం తీసుకున్నా. నేను ముఖ్యమంత్రి కావాలని కాంగ్రెస్‌లో చేరలేదు. పార్టీ కోసం కష్టపడ్డా. అదే రేవంత్ నాయకులను తొక్కుకుంటూ.. పథకం వేసుకుని పార్టీలో చేరి ముఖ్యమంత్రి అయ్యిండు. రేవంత్ నిర్ణయాలతో సొంత జిల్లా మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో పార్టీ ఓడిపోయింది.పార్టీ కార్యకర్తలకు ఇష్టం లేకపోయినా ఎమ్మెల్యే సంజయ్‌ను కాంగ్రెస్‌లో చేర్చుకున్నారు. రాబోయే రోజుల్లో రేవంత్‌రెడ్డితో పోరాటం చేయబోతున్నా. ఇది నా ఆఖరి పోరాటం కానుంది. బీఆర్ఎస్‌ను ఎదిరించి కాంగ్రెస్‌ను అధికారంలోకి తేవడానికి పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నాయకుడిగా భట్టి ఎంత పోరాటం చేశారో.. మండలి నాయకుడిగా నేనూ అంతే పోరాటం చేశా. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి, భట్టి ఉప ముఖ్యమంత్రి అయినప్పుడు నాకు మంత్రి అయ్యే అర్హత లేదా? సీనియర్లయిన చిన్నారెడ్డి, మధుయాష్కీ, హన్మంతరావును కాదని వేం నరేందర్‌రెడ్డిని రాజ్యసభకు పంపడమేంటి? బీఆర్ఎస్ నుంచి వచ్?చన వారికి పదవులు కట్టబెడుతూ పార్టీ జెండా మోసినోళ్లకు పదవులు కట్టబెట్టడాన్ని సహించలేక పార్టీని వీడుతున్నా. నాలుగు దశాబ్దాలుగా అండగా నిలిచిన కార్యకర్తలను నాకు తోడుగా నిలవాలని కోరుతున్నా.

# కొత్త పీజీ వైద్య కళాశాలలు

### వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర

హైదరాబాద్: రాష్ట్రంలోని ఐదు జిల్లా కేంద్ర ఆస్పత్రుల్లో పీజీ వైద్య కళాశాలలను ఏర్పాటు చేయనున్నామని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. మహేశ్వరంలో గత బీఆర్ఎస్ సర్కారు హయాంలో ఏర్పాటు చేసిన వైద్య కళాశాలను ఎల్బీనగర్‌కు తరలిస్తామని..మహేశ్వరంలో మరో పెద్ద ఆస్పత్రిని ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. రాష్ట్రంలో ప్రతి 25 కిలోమీటర్లకు ఒక డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయబోతున్నా మన్నారు. హైవేలపై ప్రతి 35 కిలోమీటర్లకొక ట్రామాకేర్ సెంటర్ ఏర్పాటుకు రూ.400 కోట్లు కేటాయించామని, రెండు నెలల్లో వీటి పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. మొత్తం 109 ట్రామా కేంద్రాల్లో 74 కేంద్రాలు డీఎస్‌హెచ్ పరిధిలో ఏర్పాటు కానున్నాయి. ప్రతి గ్రామంలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయాలని నిర్ణయించామన్నారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్(టీవీవీపీ)ను రద్దు చేసి దాని స్థానంలో డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్(డీఎస్‌హెచ్) ఏర్పాటు చేసేందుకు ఉద్దేశించిన బిల్లును బుధవారం శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. బిల్లుపై సభ్యుల ప్రశ్నలకు మంత్రి దామోదర్ రాజనర్సింహ సమాధానాలిచ్చారు. వైద్యులతోపాటు, ఇతర సిబ్బంది నియామకాలు, ఆర్థికపరమైన నిర్ణయాలు తీసుకోవడంలో జాప్యం జరుగుతున్నందున టీవీవీపీను ప్రత్యేక డైరెక్టరేట్‌గా వైద్యశాఖలో విలీనం చేయడానికి ఈ బిల్లును తీసుకొచ్చామన్నారు. ఉద్యోగులకు సమయానికి జీతాల చెల్లింపు, ఎంప్లాయీ హెల్త్ స్కీమ్ కింద క్యాష్‌లెస్ వైద్యం, రూ.1.2 కోట్ల ప్రమాద బీమా, పూర్తి ప్రభుత్వ ఉద్యోగ హోదా లభిస్తుందని మంత్రి వివరించారు. జిల్లాలకే ఆధునిక వైద్య సదుపాయాలను తీసుకురావడంలో భాగంగా ప్రస్తుతం 6 ఆస్పత్రుల్లో ఉన్న సీటీ స్కాన్ సేవలను విస్తరించనున్నామన్నారు. అదనంగా 200 పడకలకు పైగా ఉన్న 11 ఆసుపత్రుల్లో కొత్తగా సీటీ స్కాన్ యంత్రాలను ఏర్పాటు చేయనున్నామని, దీంతో గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సమీపంలోనే ఆధునిక నిర్ధారణ సేవ లు అందుబాటులోకి వస్తాయని మంత్రి తెలిపారు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్యశాఖలో డిసెంబర్ 2023 నుంచి ఇప్పటివరకు 9,572 పోస్టులు భర్తీ కాగా, మరో 7,267 పోస్టులు భర్తీ దశలో ఉన్నాయి. 2027లో మరో 2,929 పోస్టులకు నోటిఫికేషన్లు ఇవ్వనున్నామని మంత్రి వెల్లడించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు మాట్లాడు తూ ఈ బిల్లును తమ పార్టీ స్వాగతిస్తున్నట్లు చెప్పారు. ఆశావర్కర్లు జీతాలు రాక ధర్నాలు చేస్తున్నారని, వారిని కూడా ఈ డైరెక్టరేట్ పరిధిలోకి తీసుకొస్తారా లేదా చెప్పాలని, వారికి నెలకు రూ.18 వేల వేతనం చెల్లిస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ హామీ ఇచ్చి ఇప్పటికీ అమలు చే యడం లేదన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితారెడ్డి మాట్లాడుతూ మహేశ్వరంలో ఏర్పా టు చేసిన మెడికల్ కాలేజీని ఎల్బీనగర్‌కు మార్చవద్దని కోరారు. ఆ పార్టీ సభ్యుడు కల్వకుంట్ల సంజయ్, కాంగ్రెస్ సభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, సంజీవరెడ్డి, మజ్లిస్ సభ్యుడు జాఫర్ మాట్లాడారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీచేయాలని బీజేపీ సభ్యుడు పాల్వాయి హరీశ్‌బాబు సూచించారు. వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ఈ బిల్లును తెచ్?చనందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నామన్నారు. సీపీఐ సభ్యుడు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ మాతా, శిశు సంరక్షణ ఆస్పత్రుల్లో పేదలకు అందే వైద్యంపై సరైన పర్యవేక్షణ లేదన్నారు. కాంగ్రెస్ సభ్యుడు వంశీకృష్ణ మాట్లాడుతూ హైదరాబాద్ నుంచి శ్రీశైలం వెళ్లే రహదారిపై మన్ననూరు, అచ్చంపేటలో ట్రామాకేర్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు.

# దృఢ సంకల్పంతో సంస్కరణలు పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. సంస్కరణల విషయంలో ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తోందన్నారు. ఆర్థిక బిల్లు--2026పై లోక్‌సభలో జరిగిన చర్చకు మంత్రి నిర్మలా సీతారామన్ బుధవారం సమాధానమిచ్చారు. 2026--27 ఆర్థిక సంవత్సరం జీడీపీలో ద్రవ్యలోటు 4.3 శాతానికి తగ్గిపోతుందని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. 2021లో ఇది 9.3 శాతంగా ఉందన్నారు. దేశంలో అప్పులు–జీడీపీ నిష్పత్తి కూడా తగ్గిపోతోందని, అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలను పరిశీలిస్తే మన దగ్గరే ఈ నిష్పత్తి తక్కువగా ఉందని వివరించారు. ఐదు కీలక సూత్రాలపై ఆర్థిక బిల్లు ఆధారపడి ఉన్నట్లు స్పష్టంచేశారు. విశ్వాసం ఆధారిత పన్నుల వ్యవస్థ, ప్రజల సులభతర జీవనం, రైతుల ఎంఎస్ఎంఈలు, సహకార సంఘాల సాధికారత, దేశాన్ని గ్లోబల్ బిజినెస్ హబ్‌గా తీర్చిదిద్దడం, నిరాటంకమైన వాణిజ్య సదుపాయాలు, కస్టమ్స్ సంస్కరణలే ఈ బిల్లు ఆధారమని వెల్లడించారు. బడ్జెట్‌లో మధ్యతరగతిని విస్మరించారంటూ ప్రతిపక్షాలు చేసిన ఆరోపణలను నిర్మలా సీతారామన్ కొట్టిపారేశారు. ఫైనాన్స్ బిల్లు--2026కు లోక్‌సభ బుధవారం ఆమోదం తెలియజేసింది. ప్రభుత్వం ప్రవేశపెట్టిన 32 సవరణలు ఆమోదం పొందాయి. సభలో మూజువాణి ఓటుతో బిల్లును ఆమోదించారు. దీంతో లోక్‌సభలో బడ్జెట్‌కు సంబంధించి అనుమతుల ప్రక్రియ ముగిసింది. ఫైనాన్స్ బిల్లును శుక్రవారం రాజ్యసభలో ఆమోదించనున్నట్లు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి రిజిజు తెలిపారు.

# నా రాజీనామాతో... జగిత్యాలలో మరో జైత్రయాత్ర షురూ

- ఆద్యంతం ఉద్వేగభరితంతో
- కాంగ్రెస్ పార్టీకి రాజీనామా
- చేసిన అసెంబ్లీ టైగర్ తాటిపర్తి జీవన్ రెడ్డి...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మార్చి 25.**



ఇంకా ఎంతకాలం ఈ అవమానాలు.. ఈ మానసిక క్షోభ.. విధి లేని పరిస్థితిలో వీడుతున్న.. జీవన్ రెడ్డి వెంటే ఉంటామని ముక్తకంఠంతో నినదించిన అభిమానులు..కార్యకర్తలు..కన్నీరు పెట్టుకున్న కార్యకర్తలు..కాంగ్రెస్ పార్టీకి శాపనార్థాలు..పెట్టిన కార్యకర్తలు.. కాంగ్రెస్ కండువా వేసుకొని.. ఇందిరా భవన్ నుండి అభిమానులు, కార్యకర్తలు, నాయకుల నినాదాల మధ్య స్థానిక జంబి హనుమాన్ ఆలయం వరకు కాలినడక వెళ్ళి కొబ్బరికాయ కాయ కొట్టి, పూజలు చేసి, స్థానిక బండారి గార్డెన్ వరకు వాహనంలో తరలి వెళ్లారు. విధి లిఖితం నాలుగు దశాబ్దాల అనుబంధం వదులుకోవలని ఎవరు కోరుకోరు.. విధి లేని పరిస్థితి లో నిర్ణయం తీసుకున్న. నా ఈ స్థాయికి మిత్రులు, అభిమానులు, నాయకులు కార్యకర్తలు తోడ్పడ్డారు. 1984 లో కాంగ్రెసు పార్టీ చేరిన.. ఎన్నికల్లో గెలవడం ఓడటం సహజం..ఉమ్మడి రాష్ట్రంలో జగిత్యాల ఐక్యతకు చిహ్నము. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఎవరు ముందుకు రాని పరిస్థితిలో సైతం స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం కాంగ్రెస్ పార్టీ ఐక్యత కు నిదర్శనం. 1996 శాసన సభ ఉప ఎన్నికల్లో 1 లక్ష ఓట్లు పోలైతే 54 వేల మెజార్టీ తో గెలుపొందిన. ఉప ఎన్నికల్లో 73 శాతం ఓట్లతో గెలుపొందిన చరిత్ర దేశంలో ఏ రాష్ట్రంలో లేదు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కెసిఆర్ పై 2006, 2008 పార్లిమెంట్ ఉప ఎన్నికల్లో అధిష్ఠానం ఆదేశాల మేరకు పోటీ చేసిన. 2014 ఎన్నికల్లో రాష్ట్రంలో టీఆర్ ఎస్ గెలుపొందితే ఉత్తర తెలంగాణ జలాల్లో ఏకైక శాసన సభ్యుడిగా ఎన్నికయ్యాను.ప్రజల పక్షాన ప్రజల గొంతుకగా వినిపించాను. 2018 లో ఎమ్మెల్యేగా ఓడినా 2019 ఉమ్మడి నాలుగు జిల్లాల్లో మొదటి ప్రాధాన్యత ఓటుతో ప్రశ్నించే గొంతుకగా ఎమ్మెల్సీగా గెలుపొందిన. శాసన మండలి లో ఏకైక సభ్యుడిగా ఒంటరి పోరాటం చేసిన. కాంగ్రెస్ పార్టీ 65 స్థానాలు, ఒకటి సీ పీ ఐ 7 గురు ఎం ఐ ఎం సపోర్ట్ ఉండగా.. మెజారిటీ ఉండి కూడా బీ ఆర్ ఎస్ పార్టీ పది స్థానాల్లో ఫిరాయింపులు ప్రోత్సహించారు. దశాబ్ద కాలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పై దౌర్జన్యం చేసిన వారిని మళ్ళీ పార్టీ లో స్థానం కల్పించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల హక్కుల ను దోచుకన్నారు. విధి లేని పరిస్థితిలో బీ ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను చేర్చుకున్నాం. మీ హక్కుల కు భంగం కలుగనివ్వమని కేసి వేణుగోపాల్, శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారు. జగిత్యాల మార్కెట్ కమిటీ మారు గంగారెడ్డి, రాయికల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మహిపాల్ రెడ్డి నియామకంలో అందరూ ఏకాభిప్రాయం తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ను కలసి మార్కెట్ కమిటీ చైర్మన్ ల ప్రతిపాదనలు అందజేయాగ వేం నరేంద్ర రెడ్డిని అప్పగించగా.. ఇవేమైంది అని అడిగితే నాది ఏముందీ నాది పోస్ట్ మాన్ ఉద్యోగం సి ఎం ఏది చెప్తే ఆది చేస్తా అన్నారు. సీఎం అమెరికా పర్యటన నుండి తిరిగి వచ్చిన తర్వాత మార్కెట్ కమిటీ చైర్మన్ పోస్టుల కోసం రెండో ప్రతిపాదన చేశారు. దశాబ్దాల తరబడి నాకు అండగా నిల్చిన నాయకుడు అతి కిరాతకంగా హత్యకు గురైతే నేను స్పందించలా వద్దా... ఓ కాంగ్రెస్ కార్యకర్త అతి దారుణంగా నది బజారులో చంపబడితే కనీసం సి ఎం రేవంత్ రెడ్డి ఏం జరిగింది అని కూడా అడుగలేదు... నా స్థాయి ముఖ్యమంత్రి ఓదార్పు కోరునుకే స్థాయి కాదా..అని నిలదీశారు.. కార్యకర్తల శ్రమతో ముఖ్యమంత్రిగా అవకాశం వచ్చింది. కనీసం కార్యకర్తకు అండగా నిల్వాల వద్దా. ఈ బాధ జీర్ణించుకోలేక ఏ ఐ సీ సీ కి లేఖా రాసిన. చనిపోయిన కార్యకర్త కుటుంబానికి అండగా నిలువలసిన నైతిక బాధ్యత లేదా.. మార్కెట్ కమిటీ ప్రతిపాదన నిలుపకుండా నియామకం చేపడితే బతికి ఉండేవారేమో.. గంగారెడ్డి మరణం లో నాది బాధ్యత ఉంది అని భావిస్తున్న.. రెండేళ్లు గడుస్తుంది..మార్కెట్ కమిటీ నియామకం అయితే ఒక టర్మ్ పూర్తి అయ్యేది. ఇదేమిటి కాంగ్రెస్ నా కార్యకర్తల హక్కుల అధిష్టానం సంయమనం పాటించాలి అన్నారు. ముఖ్యమంత్రి స్వయంగా అడ్లూరి లక్ష్మణ్ సాక్షిగా ఉత్తర్వులు జారీ చేయమని చెప్పిన తర్వాత కూడా అమలు చేయకపోతే ఎలా కార్యకర్తలు బలి అవుతుంటే వారికి అండగా నిలవకపోతే పార్టీ లో ఏవిధముగా కొనసాగటం.. దేవాలయాల కమిటీలో,ప్రభుత్వ న్యాయవాదుల నియామకంలో కూడా మాకు కనీసం సంచారం లేదు. బీ ఆర్ ఎస్ పాలనలో అరచకం చేసిన పోలీస్ యంత్రాంగం మళ్ళీ తీసుకువచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాది అని భావన ఉండాల వద్దా.. ఒక పార్టీ లో ఎమ్మెల్యే గా గెలిచి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బీ ఫారం మీద పోటీ చేయడం దేనికి సంకేతం..పార్లమెంట్ ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజక వర్గంలో ఓడిపోయింది.. ఈ వయసులో నాకు బయటకు వెళ్లలని లేదు.. అభివృద్ధి కోసం సీఎం తో కల్సి పనిచేస్తే పార్టీ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవద్దు. పీ సి సి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కల్సి ప్రయాణం చేద్దాం అంటారు.. 20 నెలలుగా నన్ను కించపరుస్తూ.. అడుక్కునే స్థాయికి తీసుకువస్తే ఏం చేయాలి.. మొన్నటి వరకు ప్రభుత్వం మాత్రమే ఎమ్మెల్యేకు అండగా ఉంది అనుకున్న. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కూడా జత గా మారింది. ఇక మిగిలింది ఏముంది.. పదవులు ఇచే శక్తి లేకున్న.. కానీ ఆత్మ గౌరవం కాపాడాల వద్దా... మీనాక్షి నటరాజన్ 80 శాతం మీకే ప్రాధాన్యత ఉంటుందని హామీ ఇచ్చారు. శాసన మండలి లో ఒంటరి పోరాటం చేసిన.. నేను మంత్రి పదవికి అర్హుడిని కాదా.. సోనియా గాంధీ నిర్ణయం తీసుకున్నారు.. పి సీ సి అధ్యక్షుడిగా నన్ను సోనియా గాంధీ నిర్ణయించుకున్న తర్వాత మారుతుందా.. పెట్టుబడి దారులు నాగార్జునసాగర్ ఉప ఎన్నికలు ఉన్నాయని వాయిదా వేశారు పీ సీ సి అధ్యక్ష స్థాయి వ్యక్తిని నియోజక వర్గంలో నా హక్కుల కోసం పోరాటం చేయాల్సిన పరిస్థితి తీసుకువచ్చారు. ఎమ్మెల్సి జీవన్ రెడ్డి ఎదగకుండా అణగదొక్కాలని..రేవంత్ రెడ్డి ఆలోచన.. ఎదిరించి పోరాటం చేయం నాకు కొత్త కాదు. చంద్రబాబును, కెసిఆర్ ను ఎదిరించి పోరాటం చేసిన.రేవంత్ రెడ్డిను ఎదిరించి పోరాటం చేస్తా.. ఎదిరొస్తే పోయేది ఏముంది.. ఇంకా ఎంతకాలం ఈ అవమానాలు.. ఎంతకాలం ఈ మానసిక క్షోభ.. నీ అడుగులకు మడుగులు మడుగు లు ఒతేవారు..కావాలి..మీకు ఎదిరించే వారు వద్దు.. రాహు లా గాంధీ ఆలోచనకు అనుగుణంగా నడిచేవాడినిపై అణగదొక్కుంటున్నారు. వేం నరేంద్ర రెడ్డి ఎవరు.. చిన్న రెడ్డినీ తనకు జరిగిన అవమానికి ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచన దిశగా తీసుకువచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీ నాది..అడ్డు వేస్తే తొక్కుత అంటున్నారు. ఎంత మంది తొక్కుతారు..అని నిలదీశారు. మమ్మల్ని ఏ శక్తి కూడా అడ్డుకోలేదు. కార్యకర్తలను గౌరవించడం తెలుసుకో.. నాలుగు దశాబ్దాలుగా అండగా నిల్చిన కార్యక్తలు నాకు తోడుగా నిలవాలని కోరుకున్న. దేవుడు అవకాశం ఇస్తే జగిత్యాలను జాతీయ స్థాయిలో గుర్తు వచ్చేలా అభివృద్ధి చేస్తా..రెండేళ్లు అవమానాలతో గడిచిపోయింది. మిగిలిన రెండేళ్లు పోరాటం చేద్దాం..అని పిలుపునిచ్చారు. మన హక్కుల కోసం.. ధర్మ కోసం పోరాటం చేద్దాం..... నాకు అండగా నిలువండి. నేను అనుభవించిన మానసిక క్షోభను వ్యక్తం చేసిన.. నేను ముఖ్యమంత్రిని కావలనీ కోరుకోలేదు.. మీ తొక్కుడు భరించలేక.. స్వేచ్ఛ కోరుకుంటున్న..మమ్మల్ని బతుకన్నివ్వండి.. ఇకనైనా కాంగ్రెస్ కార్యకర్తల హక్కుల రక్షిస్తారని కోరుకుంటున్న. జీవన్ రెడ్డి అడుగు జాడల్లో నడుస్తాం. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు కృషి చేసిన జీవన్ రెడ్డిని అవమాన పరుస్తూ, పార్టీ నుండి వెళ్ళిపోయేలా చేసిన వారికి అదే గతి పడుతుంది.. 40 ఏళ్ల అనుబంధాన్ని తెగ్గిసిన వారికి అదే గతి పడుతుంది.. కాంగ్రెస్ పార్టీ పతనం ప్రారంభం అయింది. జీవన్ రెడ్డి వెంటే ఉంటాం..జీవన్ రెడ్డి ఎక్కడ ఉంటే మేము అక్కడే ఉంటాం. పదవులు కాదు.. ఆత్మ గౌరవమే ముఖ్యం.. జీవన్ రెడ్డి పార్టీని వీడి పోవడం పై కన్నీరు పెట్టుకున్నారు. కార్యకర్తల కళకళ తలుగుతది. కాంగ్రెస్ పతనం జగిత్యాల నుండే ప్రారంభం అవుతుంది. కాంగ్రెస్ పార్టీ నీ కుటుంబంగా భావించినం... ఓపిక నశించి.. పార్టీ వీడాల్సి వస్తుంది..జగిత్యాల జిల్లా మండల అధ్యక్షులు ఎస్సీ సెల్ అధ్యక్షుడు, ఉప సర్పంచులు, మాజీ ఉప సర్పంచులు, జిల్లా ఫిషరీస్ అధ్యక్షుడు, మండల అధ్యక్షులు, వందలాది మంది కార్యకర్తలు, సర్పంచులు, కౌన్సిలర్లు, బతికేపల్లి సర్పంచ్, మండల మాజీ అధ్యక్షులు, వెల్గటూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవికి రాజీనామా చేశారు. బీర్పూర్ మాజీ ఎంపీ పీ, యూత్ కాంగ్రెస్ స్టేట్ జెనరల్ సెక్రటరీ పదవితోపాటు, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. యూత్ కాంగ్రెస్ జగిత్యాల్ అసెంబ్లీ నియోజక వర్గం అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. యువజన కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, జగిత్యాల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్ష పదవికి, రాజీనామా. రాష్ట్ర మహిళా కార్యదర్శి రాజీనామా చేశారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన సర్పంచులు, మండల నాయకులు, కార్యకర్తలు తమ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు.



## యువ సబర్మతి యూత్ ఆధ్వర్యంలో హెల్త్ డిపార్ట్మెంట్ సహకారంతో టీబీ (క్షయ) వ్యాధిపై అవగాహన

**( కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) మార్చి 25**

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రం లో బుధవారం రోజున హెల్త్ డిపార్ట్మెంట్ సహకారంతో టిబి (క్షయ )వ్యాధుల పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించి, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు టీబి వ్యాధి పై అవగాహన కల్పించారు. సుపరింటెండెంట్ డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ టీబీ లక్షణాలు, నివారణ గురించి వివరించరు, సమయానికి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు, టీబీ నీ నివారించవచ్చు అని , టీవీ రహిత సమాజం కోసం అందరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. యూత్ చేపడుతున్న ఇలాంటి కార్యక్రమాలు అభినందనీయమని తెలిపారు. స్కూల్ ప్రిన్సిపల్ అనిత మాట్లాడుతూ చిన్న వయసు నుంచే ఆరోగ్యంపై అవగాహన అవసరమని, ఇలాంటి కార్యక్రమాలు కొనసాగించాలని సూచిస్తూ యూత్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎల్పుల రాము, బోడపట్ల రాజ్ కుమార్, కాల్వ మధుకర్,ఎనగందుల గణేష్, తమ్మనవేని సంతోష్,బక్కశెట్టి లవన్..లు పాల్గొన్నారు



## హాజ్ యాత్రకు వెళ్లే వారికీ అన్నిరకాల పరీక్షలు

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిరాల స్టాప్ రిపోర్టర్) మార్చి 25లి**

మంచిర్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో హజ్ యాత్ర కోసం అన్ని పరీక్షలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత, ఆసుపత్రి సుపండెంట్ డాక్టర్ వేదవ్యాస్ ఆర్ ఎం ఓ డాక్టర్ శ్రీధర్, కలిసి 17 మందికి హజ్ యాత్రకు వెళ్లి వారికి అన్ని రకాల పరీక్షలు చేయడం జరిగినది ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని మాట్లాడుతూ జిల్లా సొసైటీ కోరిక ప్రకారం హజ్ యాత్రకు వెళ్లే వారికి ఎక్స్రే రక్త పరీక్ష మరియు ఫిజికల్ ఫిట్నెస్ పరీక్షలు అన్నీ చేయడం జరిగినది చేసిన తర్వాత వివరములన్నియు పోర్టల్ లో నమోదు చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో డాక్టర్ ముస్తాఫా,డాక్టర్ తాజ్మీయ, డిపిఓ ప్రశాంతి,మరియు ల్యాబ్ టెక్నీషియన్లు ఎక్స్రే టెక్నీషియన్లు సిబ్బంది జిల్లా కోఆర్డినేటర్ జిల్లా అసోసియేటీ శ్రీ ముజాయిద్ పాల్గొన్నారు అజకు వెళ్లే యాత్రికులకు వ్యాక్సినేషన్ కార్యక్రమం అదేవిధంగా అవగాహన కార్యక్రమం వ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి చెప్పడం జరిగినది ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, జిల్లా జిల్లా వ్యాక్సినేషన్ మేనేజర్ అఖిల్ భాష,సిహెచ్ఓ, వెంకటేశ్వర్లు లింగారెడ్డి, పాల్గొన్నారు



## మందమర్రిలో అరైవ్ అలైవ్ కార్యక్రమం ఎన్.హెచ్.ఏ.ఐ సిబ్బంది

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) మార్చి 25**

మంచిర్యాల జిల్లా? మందమర్రి, రహదారి భద్రతే లక్ష్యంగా చేపట్టిన 'అరైవ్ అలైవ్' ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారం మందమర్రిలో ఎన్. హెచ్.ఏ.ఐ, పెట్రోలింగ్ బృందాలతో బెల్లంపల్లి ఏసీపీ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ?ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ, జాతీయ రహదారులపై ప్రమాదాల నివారణలో పెట్రోలింగ్ పార్టీల పాత్ర అత్యంత కీలకమని స్పష్టం చేశారు. విధి నిర్వహణలో సిబ్బందికి ఉండాల్సిన బాధ్యతలు, క్షేత్రస్థాయిలో వారు అనుసరించాల్సిన వ్యూహాలపై ఆయన దిశానిర్దేశం చేశారు.

**ముఖ్య అంశాలు**

విధుల స్పష్టత: ప్రమాదాలు జరిగిన వెంటనే స్పందించడం, క్షతగాత్రులను సకాలంలో ఆసుపత్రికి తరలించడం వంటి అంశాలపై సిబ్బందికి స్పష్టమైన అవగాహన కల్పించారు.

**ప్రమాదాల నివారణ**

రహదారిపై నిలిచిపోయిన వాహనాల వల్ల ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

**అప్రమత్తత**

రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ మరింత ముమ్మరం చేయాలని, వేగ పరిమితిని మించిన వాహనదారులను గుర్తించి హెచ్చరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సీఐ,ఎస్ఐ, కాసిపేట ఎస్ఐ, ఎన్. హెచ్.ఏ.ఐ సిబ్బంది మరియు సంబంధిత విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రయాణికుల ప్రాణాలను కాపాడటమే ప్రథమ కర్తవ్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఏసీపీ ఈ,సందర్భంగా,పిలుపునిచ్చారు.

## పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

### జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.చంద్రయ్య


**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిరాల స్టాప్ రిపోర్టర్) మార్చి 25**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమ నిర్వహణలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.చంద్రయ్య అన్నారు. బుధవారం జిల్లాలోని జన్నారం మండలం పొనకల్ గ్రామపంచాయతీలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కొనసాగుతున్న పారిశుధ్యం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. గ్రామంలోని అంతర్గత రహదారులు, మురుగు కాలువ వ్యవస్థను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, ప్రజలకు శుద్ధమైన త్రాగునీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు పథకాల అమలు తీరును పరిశీలించి లబ్ధిదారులు నిబంధనల ప్రకారం ఇండ్లు త్వరగా నిర్మించుకునేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. గ్రామంలోని నర్సరీని సందర్శించి వేసవిలో మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని, సకాలంలో నీటిని అందించి మొక్కలను పరిరక్షించాలని తెలిపారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం శ్రద్ధ వహించాలని తెలిపారు. ప్రభుత్వం ఆసుపత్రిని సందర్శించి సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ రామ్మోహన్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఉమర్ షరీఫ్, మండల పంచాయతీ అధికారి జలంధర్, గృహ నిర్మాణ శాఖ ఎ.ఈ. లయకత్ అలీ, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎ.ఈ. నందన్ వర్మ, పంచాయతీ కార్యదర్శి రాహుల్, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్బీనగర్‌కు మార్పు వద్దు.. కందుకూరుకే కాలేజీ:మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**(వై యాదగిరి, ప్రజా తీర్పు మహేశ్వరం) మార్చి 25**



రంగారెడ్డి జిల్లాకు కేటాయించిన మెడికల్ కాలేజీని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతర ప్రాంతాలకు మార్చకుండా కందుకూరులోనే కొనసాగించాలని మహేశ్వరం ఎమ్మెల్యే,మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అసెంబ్లీలో డిమాండ్ చేశారు.ప్రశ్నోత్తరాల సమయంలో వైద్యారోగ్య శాఖపై జరిగిన చర్చలో సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ,గతంలో కేసీఆర్ ప్రభుత్వం రంగారెడ్డి జిల్లాకు ప్రత్యేకంగా మెడికల్ కాలేజీని మంజూరు చేసి,కందుకూరులో ప్రారంభానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని గుర్తుచేశారు.ప్రస్తుతం ఆ మెడికల్ కాలేజీని ఎల్బీనగర్‌కు తరలించే ప్రయత్నాలు జరుగుతున్నాయని వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయని,ఇది గ్రామీణ ప్రాంత ప్రజలకు అన్యాయం అవుతుందని పేర్కొన్నారు.శ్రీశైలం హైవేపై తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను ప్రస్తావిస్తూ,ప్రమాదాల సమయంలో తక్షణ వైద్యసేవలు అందుబాటులో లేకపోవడం వల్ల బాధితులు హైదరాబాద్ చేరుకునేలోపే ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.



# పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే నా లక్ష్యం

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**(వినోద్, ప్రజా తీర్పు మల్కాజిగిరి మేడ్చల్) మార్చి 25**

పేదల ఆరోగ్యం మెరుగుపరచడానికి బస్తీ దవాఖానాలు అందుబాటులోకి తేవాలని ఉద్దేశంతో మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ఇటీవల ఎమ్మెల్యే మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరికి వినతిపత్రం సమర్పించారు స్పందించిన కలెక్టర్ డిప్యూటీ డిఎంహెచ్ఓ లావణ్య కు ఆదేశాలు జారీ చేయడంతో బుధవారం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని హిల్ టాప్ కాలనీలో పేదల కోసం నిర్మించిన బస్తి దవాఖాన భవనాన్ని స్థానిక బీఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్ తో కలిసి పరిశీలించడం జరిగింది. త్వరలో బస్తీ దావఖానాలను అందుబాటులోకి తీసుకొచ్చి పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి చర్యలు చేపడతామని డిప్యూటీ డిస్ట్రిక్ట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ లావణ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు బైరుఅనిల్, మర్రి శ్రీనివాస్, వెంకటేష్, అశోక్ మరియు హిల్ టాప్ కాలనీ బస్తివాసులు పాల్గొన్నారు.




# జమ్మికుంట,హుజరాబాద్ ప్రైవేట్ హాస్పటల్లో దోపిడిని అరికట్టాలి

**జమ్మికుంట మార్చి 25 (ప్రజాతీర్పు)**

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్ అధ్యక్షతన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కార్యదర్శి జిందం ప్రసాద్ హాజరై వారు మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పిటల్స్ బలోపేతం చేయాలి, ప్రభుత్వ హాస్పిటల్ లో సమయానికి డాక్టర్స్ లేక పేషెంట్లు ఇబ్బంది పడతా ఉన్నారు, ప్రజలు కట్టే టాక్స్ ల తో జీతాలు తీసుకొని ప్రవేట్ హాస్పిటల్లో పనిచేస్తున్నారు, ప్రైవేట్ హాస్పిటల్లో పేషెంట్లకు టెస్టుల పేరుతో అందిన కాడికి దోచుకుంటున్నారు మరికొన్ని హాస్పిటల్స్ అనుమతి లేకుండా హాస్పిటల్స్ నడిపిస్తున్న పట్టించుకోని ఆరోగ్య శాఖ , అవినీతి మత్తులో నిద్రపోతున్న సంబంధించిన ఆరోగ్యశాఖ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా ఉన్న హాస్పిటల్స్ పై చర్యలు తీసుకొని మెడికల్ మాఫియాను ఆపాలని సంబంధించిన ఆరోగ్యశాఖ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాం లేని ఎడల ప్రైవేటు హాస్పిటల్స్ పైన ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రైవేట్ హాస్పటల్ మేనేజ్మెంట్ హెచ్చరిస్తా ఉన్నాం ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి ధీరజ్ ,పిడిఎస్ యు సహాయ కార్యదర్శి విష్ణు, నగర కార్యదర్శి మొగిలి శివ పాల్గొన్నారు.



# భవిత కేంద్రం సేవలు వినియోగించుకోవాలి

**ఎల్లారెడ్డిపేట, మార్చి 25 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

దివ్యాంగ విద్యార్థులు భవిత కేంద్రం సేవలు వినియోగించుకోవాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. ఎల్లారెడ్డిపేట మండలకేంద్రంలో భవిత కేంద్రాన్ని కలెక్టర్ బుధవారం ప్రారంభించారు. భవిత కేంద్రం పరిధిలో మొత్తం ఎందరు దివ్యాంగులు ఉన్నారు? ఏ ఏ సేవలు వారికి అందిస్తారో ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఎల్లారెడ్డిపేట మండలకేంద్రంలో భవిత కేంద్రం అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. దీని సేవలను దివ్యాంగ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి బుధవారం, గురువారం ఐఈఆర్పీ, ఫిజియోథెరపిస్ట్ సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. అనంతరం మండల సమాఖ్య భవనాన్ని పరిశీలించి, ఎందరు సభ్యులు ఉన్నారని, స్వయం ఉపాధి, సంఘాల ఆర్థిక కార్యకలాపాలపైన ఆరా తీశారు. అక్కడి నుంచి జూనియర్ కళాశాల మైదానంలో పనులను పరిశీలించి.. అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సబేరా బేగం, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ సుజాత, ఎంపీడీఓ సత్తయ్య, ఎంఈవో కృష్ణహరి, తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంక్ పనుల పురోగతిని పరిశీలించిన అదనపు ఎస్పీ ఎస్. మహేందర్

**మెదక్, మార్చి 25 (ప్రజా తీర్పు)**



మెదక్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (×ూజ) కు సంబంధించిన పెట్రోల్ బంక్ పనుల పురోగతిని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ పరిశీలించారు. బుధవారం అవుసులపల్లి గ్రామ పరిధిలో నిర్మాణంలో ఉన్న పెట్రోల్ బంక్ పనులను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించి, పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ సందర్భంగా అక్కడి పరిస్థితులను తెలుసుకుని, అవసరమైన మౌలిక సదుపాయాలను సక్రమంగా ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలకు ఇంధన సౌకర్యం అందుబాటులోకి రావడం ద్వారా స్థానికులకు ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. అదనపు ఎస్పీ వెంట ఏఆర్ డియస్పి రంగా నాయక్, ఆర్ఎసై మహిపాల్ సిబ్బంది ఉన్నారు.

# విద్యారంగ బలోపేతంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**(వి.వెంకటేష్,ప్రజాతీర్పు మంచిరాల స్టాప్ రిపోర్టర్) మార్చి 25**



విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని కాసిపేట మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి అదనపు తరగతి గదులు, భోజనశాల నిర్మాణ పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ సింగ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా రంగాన్ని బలోపేతం చేస్తూ అనేక చర్యలు చేపడుతుందని తెలిపారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, ప్రహరీ గోడ ఇతర సౌకర్యాలను కల్పించి నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన విద్య బోధన అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ క్రమంలో పాఠశాలలో చేపట్టిన అదనపు తరగతి గదులు, భోజనశాల నిర్మాణ పనులు, అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. 8వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాల వివరాలు అడిగి తెలుసుకుని విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించారు. ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని వాటిని సాధించే దిశగా పట్టుదలతో కృషి చేయాలని తెలిపారు. మండల కేంద్రంలో పారిశుధ్య నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. అంతర్గత రహదారులు, మురుగు కాలువల వ్యవస్థ, నివాస ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, రహదారులు, మురుగు కాలువలలో ఎప్పటికప్పుడు చెత్తను తొలగించి శుభ్రంగా ఉంచాలని తెలిపారు. లబ్ధిదారులు తమకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను నిబంధనల ప్రకారం నిర్మించుకోవాలని, ఆ దిశగా అధికారులు లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం లంబడితండ (కె) గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. గ్రామంలోని పల్లె దవాఖానను సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, పారిశుధ్య నిర్వహణ, రిజిస్టర్లను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. పెద్దనపల్లి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి గ్రామంలో ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# జమ్మికుంట డిగ్రీ కళాశాల మైదానంలో జెపీఎల్ సీజన్-3

**జమ్మికుంట మార్చి 25 (ప్రజాతీర్పు)**

జమ్మికుంట డిగ్రీ కళాశాల మైదానంలో జమ్మికుంట ప్రీమియం లీగ్ ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ ని ఘనంగా సన్మానించిన జెపీఎల్ నిర్వాహకులు మరియు క్రీడాకారులు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని,క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ,జట్టు భావనను పెంపొందిస్తాయని తెలుపుతూ ప్రస్తుత యువత చెడు వ్యసనాలకు లోనుకాకుండా ప్రస్తుత పరిస్థితులలో తమ ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని క్రీడల పట్ల శ్రద్ధ చూపించి ఏదో ఒక క్రీడా పై నైపుణ్యత సాధించాలని తమను కన్నా తల్లిదండ్రులపై గౌరవం చూపించాలని తెలుపుతూ ఇలాంటి టోర్నమెంట్లు స్థానిక ప్రతిభను వెలికి తీసేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు క్రీడాకారులను పరిచయం చేసుకుంటూ వారికి శుభాకాంక్షలు తెలుపుతూ అన్ని జట్లు క్రీడాస్ఫూర్తితో పోటీ పడాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ ,స్థానిక కౌన్సిలర్ దిడ్డి కోమల,దిడ్డి రాము మాచెర్ల రాజు, కందాల రాము, శ్రీనివాస్,రాము క్రీడాభిమానులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మదేవేందర్ రెడ్డికి ఆహ్వానం

**మెదక్, మార్చి 25 (ప్రజా తీర్పు)**



మెదక్ పట్టణంలోని ద్వారకానగర్ కాలనీలో గల శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఈనెల 27న ఉదయం 11:00 గంటలకు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ స్పీకర్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం. పద్మదేవేందర్ రెడ్డి దంపతులను వారి నివాసం హైదరాబాద్లోని కొంపల్లిలో బుధవారం మెదక్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ సులోచన ప్రభురెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా జరిగే సీతారాముల కళ్యాణ మహోత్సవానికి హాజరుకావాలని కోరారు.




# మనిషిని మూర్ఖం గా మారుస్తుంది మూఢ నమ్మకం

## మూఢనమ్మకాలపై ప్రజలు చైతన్యవంతులు కావాలి

**జమ్మికుంట మార్చి 25 (ప్రజాతీర్పు)**

గంద్రపల్లి గ్రామంలో గత నెల రోజుల నుండి జరుగుతున్న సంఘటనలు యాదృచ్ఛికంగా జరుగుతున్న మరణాలు గ్రామంలో చేతబడి,బాణామతి జరుగుతుందని గ్రామానికి కీడు సోకిందని గ్రామ ప్రజలందరూ ఊరు విడిచి గ్రామ పొలిమేర లో ఉదయం నుండి రాత్రి వరకు ఉండడం గ్రామంలో జరుగుతున్న సంఘటనల మీద జిల్లా కలెక్టర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశానుసారం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వరుణ మరియు గ్రామ సర్పంచ్ తోట కవిత లక్ష్మణ్ సారథ్యంలో గంద్రపల్లి గ్రామంలో చేతబడి,బాణామతి వంటి మూఢనమ్మకాలపై అవగాహన కల్పిస్తూ గ్రామంలో పర్యటించడం జరిగింది ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ వరుణ , గ్రామ సర్పంచ్ తోట కవితా లక్ష్మణ్ మాట్లాడుతూ చేతబడి బాణామతి వంటి మూఢనమ్మకాలను ప్రజలు ఎవరు నమ్మవద్దని అటువంటి వాటికి దూరంగా ఉండాలని ప్రజలు ఎవరైనా అనారోగ్యం బారిన పడితే మూఢనమ్మకాల జోలికి పోకుండా అందుబాటులో ఉన్న ప్రభుత్వ వైద్య సిబ్బందిని సంప్రదించాలని మూఢనమ్మకం మనిషిని మూర్ఖంగా చేస్తుందని మనిషిని మనిషిలాగ ఉండనివ్వదని అందుకే ప్రజలందరూ మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలని ప్రజలను చైతన్య పరచడం జరిగింది. వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద వైద్య శిబిరం ఏర్పాటుచేసి ఆరోగ్య సమస్యలు ఉన్న ప్రజలకు వైద్య పరీక్షలు చేసి చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి మందులు ఇవ్వడం జరిగింది. హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ముఖ్యంగా వడదెబ్బ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వేసవి ఎండల తీవ్రతలకు ఉష్ణగ్రతలు పెరగటం వల్ల ప్రజలు వడ దెబ్బకు గురయ్యే అవకాశం వుంది కాబ్బటి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వడ దెబ్బ లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను క్లుప్తంగా వివరించి చెప్పినారు. బయటికి వెళ్లినప్పుడు గొడుగు, టోపీ, తలపాగ, తెల్లని కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు. ఉదయం మరియు సాయంత్రం ఎండ లేని సమయంలో పనులు చేసుకోవాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తోట కవిత లక్ష్మణ్, వైద్యాధికారి డాక్టర్ వరుణ, డాక్టర్ కార్తీక్, హెల్త్ ఎడ్యుకేటరు అడిదెల మోహన్ రెడ్డి,హెల్త్ సూపర్ వైజర్ అరుణ, ల్యాబ్ టెక్నీషియన్ రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి రాము, ఏఎన్ఎం మణెమ్మ, దీపిక ఆశా, కారోబార్ పురషోత్తం రావు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష, జరిమానా తప్పదు,తస్మాత్ జాగ్రత్త

- డ్రంకన్ డ్రైవ్ లో పట్టుబడిన 84 మంది మందు బాబులకు జరిమానాలు.
- వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్

**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) మార్చి 25 :**



వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు పట్టణ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 84 మంది మందు బాబులు పట్టుబడగా వారిని వేములవాడ పోలీసులు ఈరోజు కోర్టులో ప్రవేశపెట్టగా17 మందికి ఒక్కొక్కరికి 5000 రూపాయలు, 46 మందికి ఒక్కొక్కరికి 2000 రూపాయల జరిమాన,21 మందికి ఒక్కొక్కరికి4000 రూపాయల జరిమానాలు విధిస్తు వేములవాడ మేజిస్ట్రేట్ జ్యోతిర్మయి గారు తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ తెలిపారు. వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన మందు బాబులకు ఎస్.ఐ రామ్మోహన్ , ట్రాఫిక్ ఎస్.ఐ రాజు ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు. ఈ సందర్భంగా సి.ఐ గారు మాట్లాడుతూ... ప్రతి రోజు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరైఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని,ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# పెట్రోల్, డీజిల్ తో పాటు కొరత లేదు

- రాష్ట్రంలో సరిపడా ఇంధన నిలువలు
- ఏ ఒక్కరూ గందరగోళంలో పడకండి
- రాష్ట్ర ప్రజలకు మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉద్బోధ

**(వి,వెంకటేష్, ప్రజాతీర్పు మంచిరాల స్టాఫ్ రిపోర్టర్) మార్చ్ 25**



రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్,ఎల్.పి.జి కొరత ఉత్పన్నమయ్యే ప్రసక్తేలేదని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రధానంగా హైదరాబాద్ లో డీజిల్,పెట్రోల్ బంక్ ల వద్ద పెద్ద ఎత్తున ఉన్న క్యూలను చూసి పెట్రోల్,డీజిల్,ఎల్.పి.జి కొరత అంటూ జరుగుతున్న ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఇంధన వనరులతో పాటు ఎల్.పి.జి కొరత అంటూ వస్తున్న వదంతులతో ప్రజాలేవరు గందరగోళంలో పడొద్దని ఆయన ఉద్బోధించారు. ఈ మేరకు రాష్ట్ర శాసనసభ ప్రాంగణంలో పౌర సరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర తో కలసి ఆయన మీడియాతో ముచ్చటించారు. రానున్న మూడు నెలలకు సరిపడా నిల్వలు ఉన్నాయని జరుగుతున్న వదంతులతో ఏ ఒక్కరూ అయోమయంలో పడొద్దని ఆయన ఉద్బోధించారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్,భారత పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ తో హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ కంపెనీలు ఇంధన సరఫరాలను గణనీయంగా పెంచాయని ఆయన పేర్కొన్నారు. డిమాండ్ నీ మించి సరఫరా కొనసాగుతోందని,ఈ రోజు 17,246 కిలో లీటర్ల డిమాండ్ ఉండగా 17,898 కిలోలీటర్ల సరఫరా జరగడమే ఇందుకు నిదర్శనమన్నారు.అంటే 652 కిలో లీటర్ల అదనపు నిల్వ మిగిలిందన్నారు. దీనికి తోడు అదనంగా 16,000 కిలోలీటర్ల ఇంధనం నిల్వ ఉంచడంతో పాటు 1200 అదనపు ట్యాంకర్లను వినియోగిస్తున్నామని ఆయన తెలిపారు. వినియోగదారులు గందరగోళంలో పడి పెద్ద ఎత్తున కొనుగోళ్లు చేయడంతొ రోజు వారి డిమాండ్ ఒక్కసారిగా 25% పెరిగినా రోజువారీ సరఫరాలో సగటున పోల్చిచూసినపుడు కుడా ఎక్కడా అంతరాయం కలుగ కుండా అదనంగా 22% అందుబాటులో ఇంధన వనరులు నిల్వలు ఉన్నాయని ఆయన తెలిపారు. అయితే కొన్ని పెట్రోలు బంక్ లకు నిర్ణిత సమయానికి ట్యాంకర్లు చెరుకోక పోవడంతో ఆయా బంక్ లలో నో–స్టాక్ బోర్డులు,వెలుస్తున్నాయన్నారు.వాస్తవంగా మాత్రం ఎంత మాత్రం కొరత లేదని ఆయన పునరుద్ఘాటించారు. అయితే అదే సమయంలో షికార్లు చేస్తున్న పుకార్లను నమ్మి వినియోగదారులు కంటైనర్లలో,డబ్బాలలో పెట్రోల్, డీజిల్ ని తీసుకెళ్లడం పూర్తిగా చట్టవ్యతిరేకమైన చర్య అని అంతకుమించి ప్రమాదకరమని ఆయన హెచ్చరించారు. పెట్రోలియం నిలువలు రానున్న 65 రోజులకు సరిపడా, ఉన్నాయని, సరఫరాలో ఎటువంటి ఆటంకాలు ఎదురు కాకుండా ఉండేలా నిరంతరం కొనసాగేం దుకు వీలుగా ా.+.జ లైన్ ను విస్తరించినట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్ర రాజధానిలో 596 పెట్రోల్ బంక్ లు నిరంతరాయంగా పని చేస్తున్నాయని,హైదరాబాద్ తో పాటు రాష్ట్రంలో ఎక్కడ కుడా కొరత లేదని అహ్మదాబాద్, సూరత్, బెంగుళూరు, ధారవాడ ,బెల్గాం వంటి నగరాలలో కూడ ఇదే పరిస్థితి,ఉత్పన్నమయ్యాయన్నారు. ఎల్.పి.జి విషయంలో ఎటువంటి కొరత లేదని,కాకపోతే కమర్షియల్ సిలిండర్ల సరఫరాలో కొంతమేర సమస్య ఉన్నట్లు గుర్తించమన్నారు. ఇదే సందర్భంలో అక్రమంగా వినియోగిస్తున్న 2,952 కమర్షియల్ సిలిండర్లను అధికారులు స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేసినట్లు ఆయన వెల్లడించారు. పెట్రోల్,డీజిల్ గృహ వినియోగదారులకు అవసరమైన ఎల్.పి.జి సమృద్ధిగా అందుబాటులో ఉందని,ప్రజలేవరు అయోమయానికి గురి కావొద్దని,వదంతులను ఎట్టిపరిస్థితుల్లోనూ నమ్మొద్దని రాష్ట్ర ప్రజలకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.

# రోడ్డు ప్రమాదంలో గాయాలైన వ్యక్తి మృతి

**ఎల్లారెడ్డిపేట, మార్చి 25 (ప్రజాతీర్పు ప్రతినిధి)**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డి మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామానికి చెందిన ఆటో యజమాని సోమవారం రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాలని ఎస్ఐ రాహుల్ రెడ్డి తెలిపారు. బొప్పాపూర్ గ్రామానికి చెందిన బొమ్మన వేణి రాజు (41) తన సొంత ఆటోలో పాల సేకరణ చేస్తూ కరీంనగర్ డైరీ కి సరఫరా చేస్తాడు. ఇదే క్రమంలో సోమవారం వేకువ జామున తన ఆటోలో పదిర గ్రామంలో పాలు సేకరించి తిరిగి వ్రతంలో ఎల్లారెడ్డిపేట పాత బస్టాండ్ వద్దకు రాగానే రోడ్డుపై ఉన్న కప్ సాసర్ గద్దెకు నిద్ర మబ్బులో ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలుగా స్థానిక బిజెపి నాయకులు, బిఆర్ఎస్ నాయకులు కలిసి హుటాహుటిన అతడిని స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అతడి పరిస్థితి విషమంగా మారడంతో కుటుంబ సభ్యులు వైద్యుల సలహాలు సూచనలు మేరకు కరీంనగర్లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించే చికిత్స అందిస్తుండగా బుధవారం దేకువ జామున మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు ఎస్సై రాహుల్ రెడ్డికి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. నడి రోడ్డుపైన ఆర్ అండ్ బి అధికారుల పర్మిషన్ లేకుండా గత తాజా మాజీ సర్పంచ్ అక్రమంగా ఈ కప్ సాసర్ ను నిర్మాణం చేసి ఆ ప్రాంతంలో ఎలాంటి సేఫ్టీ రేడియం స్టిక్కర్లు లేకుండా రాత్రి వేళలో వచ్చిపోయే వాహనదారులు చుట్టూ ఉన్న రైలింగ్ తో పాటు కప్ సాసర్ ను ఢీకొట్టుకొని ఎంతోమంది ప్రాణాలు పోగొట్టుకొని రోడ్డు ప్రమాదాల సంభవిస్తున్నాయని ఇప్పుడున్న సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు. అతడు స్పందించకపోవడంతో ఎస్సై రాహుల్ రెడ్డి గ్రామ విపిఓ బాబాయి కానిస్టేబుల్ తో రోడ్లమీద ఉన్నటువంటి బొమ్మలకు రేడియం స్టిక్కర్లు వేసే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిసింది. అలాగే కొత్త బస్టాండ్ ఎదురుగా ఉన్న తల్లి బొమ్మ విగ్రహాన్ని సైతం తొలగించి వాహనదారుల ప్రాణాలు కాపాడవలసిందిగా వాహనదారులు స్థానిక సర్పంచి ఎలగందుల నరసింహులు కోరుతున్నారు.. మరి ఎల్లారెడ్డిపేటలో అక్రమంగా నిర్మించిన తల్లి బొమ్మ విగ్రహం కప్ సాసర్ నిర్మాణాలను ఆర్ అండ్ బి అధికారులు స్థానిక సర్పంచ్ పాలవర్గం తొలగిస్తారా లేదా అంటూ తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి.

# చెట్లను నాటేది వారే.. తొలగించేది వారే

**ఎల్లారెడ్డిపేట, మార్చి 25 (ప్రజాతీర్పు ప్రతినిధి)**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని గత పాలకవర్గం ఇష్టం వచ్చినట్లు విద్యుత్ వైర్ల కింద చెట్లను నాటి ఫోటోలకు ఫోజులు ఇచ్చి విద్యుత్ హై లోల్టేజ్ కి కారణమయ్యారని పలు కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు.... వివరాల్లోకి వెళ్తే మండల కేంద్రంలోని పలు కాలనీలలో విద్యుత్ వైర్ల కింద ఇష్టం వచ్చినట్లు చెట్లను నాటారు. వాటి వల్ల విద్యుత్ లో హై వోల్టేజ్ సమస్యలు తలతి గృహ ఉపకారణాలు దగ్ధం అవడంతో పాటు కోతులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఇప్పుడున్న సర్పంచ్ నరసింహులు దృష్టికి కొంతమంది కాలనీవాసులు తీసుకెళ్లారు. పరిశీలించిన సర్పంచ్ కు ప్రత్యాన్యం దొరకక ఉదయం 11 సాయంత్రం నాలుగు గంటల వరకు విద్యుత్ తొలగించి ఇష్టం వచ్చినట్లు చెట్ల కొమ్మలు నరికి వేశారు. దీంతో పలు కాలనీవాసులు విద్యుత్ అంతరాయం కలగడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నూతనంగా వచ్చిన పంచాయితీ కార్యదర్శి శివకాంత్ ను చరవాణి ద్వారా వివరణ కోరగా విద్యుత్ వైర్ల కింద చెట్లు నాటడం వల్ల మేమే మా సిబ్బందితో చెట్ల కొమ్మలను తొలగించామని తెలిపారు. సుమారు 5 గంటలకు అంతరాయం కలగడంతో సెస్ ఏఏఈ పృథ్వి రాజును వివరణ కోరగా గ్రామపంచాయతీ సిబ్బంది మా దృష్టికి రాకుండానే వారి ఇష్టానుసారంగా విద్యుత్ తొలగించారని ఏఏఈ తెలిపారు. మండల కేంద్రంలో విద్యుత్ వైర్ల కింద ఇష్టం వచ్చినట్టు చెట్లను నాటి ప్రతి ఇంట్లో లో హై వోల్టేజ్ విద్యుత్ సరఫరా అవుతూ లక్షల్లో గృహ ఉపకరణాలు కాలిపోతున్నాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఎవరైనా ఇంటి యజమాని చెట్ల కొమ్మలు తొలగిస్తే గ్రామపంచాయతీ అధికారులు మాకు జరిమానా విధించడం ఏంటి అని, వారు తొలగిస్తే ఒక చట్టం ముల్లంగించినట్లు కాదా అదే మేము తొలగిస్తే జరిమానులు వేయడం ఏంటి అని ఆగ్రహం వ్యక్తం చేశారు

# బాలికల ఆరోగ్య రక్షణకు ఆర్ బి ఎస్ కే హెల్త్ క్యాంపుల ద్వారా పటిష్ట లిచర్యలు కలెక్టర్

- వైద్య శిబిరం ఏర్పాటు ద్వారా గైనకాలజీ. సమస్యలపై బాలికలకు చికిత్సలు, అవగాహన
- విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి మెనూ పగడ్బందీగా అమలు

**మెదక్, మార్చి 25 (ప్రజా తీర్పు )**



వెల్దుర్తి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ఆర్ బి ఎస్ కే హెల్త్ క్యాం ప్ పరిశీలన, లో కలెక్టర్ వెల్లడి జిల్లాలో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే '99 రోజుల ప్రత్యేక ప్రణాళిక' అమలును కలెక్టర్ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ బుధవారం మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం లో కస్తూరిబా కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి, మెస్ నిర్వహణ, అల్పాహారం నాణ్యతను తనిఖీ చేశారు. విద్యార్థులతో ముఖాముఖి సంభాషించి, వారికి అందుతున్న వసతులు, విద్యా బోధన, ఇతర సమస్యలపై ఆరా తీశారు. . అలాగే పప్పులు, బియ్యం, ఇతర నిత్యావసర సరుకుల నాణ్యతను తనిఖీ చేసి, మెరుగైన ప్రమాణాలను పాటించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. వంట గదిలో ఉడికించిన అన్నం, కూరల నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించి, శుచిరుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు., పాఠశాల పరిసరాల్లో పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కస్తూరిబా బాలికల విద్యాలయంలో ఆర్ బి ఎస్ కే ఆరోగ్య శిబిరం నిర్వహించి బాలికల గైనకాలజీ సమస్యలకు చికిత్సలు అందించడం తోపాటు , బాలికల ఆరోగ్య పరిరక్షణ పై అవగాహన కల్పిస్తున్నామన్నారు.శిబిరాల ద్వారా చిన్నపాటి ఆరోగ్య సమస్యలను ప్రాథమిక దశలోనే గుర్తించి, ఉచితంగా చికిత్స మరియు అత్యున్నత వైద్య సేవలు అందిస్తున్నామన్నారు.కస్తూరిబా బాలికల విద్యాలయంలో విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్య అందుతుందని విద్యార్థినిల విద్యా సామర్థ్యాలు సంతృప్తినిచ్చాయని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు. నాణ్యమైన మెనూ పగడ్బందీగా అమలు చేస్తున్నారని చెప్పారు. డి.సి.హెచ్ఎస్ శివదయాల్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో పౌష్టిక ఆహార లోపం, ఐరన్, విటమిన్, థైరాయిడ్ ,కంటి సమస్యలు, నెలసరి సమస్యలు గుర్తించి వారి పూర్తిస్థాయిలో చికిత్స అందించేందుకు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఇప్పటివరకు 216 మందికి పరీక్షలు పూర్తయినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ విద్యాలయ ఉపాధ్యాయులు హెల్త్ క్యాంప్ డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉచిత వృత్తి విద్యా కోర్సులు

**(భూక్య సందీప్, ప్రజాతీర్పు భద్రాద్రి కొత్తగూడెం) మార్చి 25**

సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో జి.యం.ఆర్. వరలక్ష్మి సెంటర్ ఫర్ ఎంపవర్మెంట్ ఑ లైవ్లీహుడ్స్ సహకారంతో నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత వృత్తి విద్యా శిక్షణ అందించనున్నట్లు కొత్తగూడెం ఏరియా జి.యం.ఎం. శాలేం రాజు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వృత్తి విద్యా కోర్సులు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను పెంపొందించడంలో ఎంతో ఉపయోగకరమని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి శిక్షణ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమాలు ప్రముఖ కంపెనీల సహకారంతో అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానంతో నిర్వహించబడతాయి.అభ్యర్థులకు ఉచిత వసతి మరియు భోజన సదుపాయం కల్పించబడుతుంది. నిపుణుల ద్వారా సాఫ్ట్ స్కిల్స్ శిక్షణ, స్పోకెన్ ఇంగ్లీష్ బేసిక్ కంప్యూటర్ శిక్షణ అందించబడుతుంది.శిక్షణ పూర్తిచేసిన వారికి ఇండస్ట్రీ గుర్తింపు పొందిన సర్టిఫికెట్ ఇవ్వబడుతుంది. అదనంగా ఉద్యోగ అవకాశాల కల్పనలో కూడా సహకారం అందించబడుతుంది.అర్హత: 18 నుండి 28 సంవత్సరాల మధ్య వయస్సు గల నిరుద్యోగ యువతీ యువకులు.శిక్షణా కోర్సులు: డ్రైవాల్ ఑ ఫాల్స్ సీలింగ్ టెక్నిషియన్ వెల్డింగ్ ఑ ఫ్యాబ్రికేషన్ టెక్నిషియన్ ఆటోమొబైల్ ఑ టూ వీలర్ టెక్నిషియన్ గెస్ట్ సర్వీస్ అసోసియేట్ (హోటల్ మేనేజ్మెంట్) ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్ రిఫ్రిజిరేషన్ ఑ ఎయిర్ కండీషనింగ్ (ఆర్ఏసీ) టెక్నిషియన్ ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్ టెక్నిషియన్ ఎక్స్కవేటర్ ఆపరేటర్ ఈ కోర్సుల్లో చేరదలచిన అభ్యర్థులు కొత్తగూడెం ఏరియా సింగరేణి వి.టి.సి వద్ద తమ పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జి.యం.తో పాటు ఎస్.ఓ టు జి.యం. ఎం. వెంకటేశ్వరరావు, కోటి రెడ్డి, ఏజీఎం పర్సనల్ జి.వి. మోహన్రావు, జి.ఎం.ఆర్ సంస్థ ప్రతినిధులు ఇతరులు పాల్గొన్నారు.

# రోహిత్ వేముల చట్టాన్ని అడ్డుకుంటాం

### రెడ్డి ఐక్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంధి తిరుపతి రెడ్డి

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) మార్చి 25**



అగ్రవర్ణ విద్యార్థులను వేదింపులకు గురి చేసి, మానసికంగా కుంగతీయలని విద్య సంస్థలలో రోహిత్ వేముల చట్టాన్ని అడ్డుకొని తీరుతామని రెడ్డి ఐక్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంధి తిరుపతి రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. రోహిత్ వేముల చట్టం తీసుకువచ్చి అగ్రవర్ణ విద్యార్థులను తెలంగాణ రాష్ట్రంలో చదవకుండా చెయ్యాలనేది ఒక కుట్రపూర్తంగా ప్రభుత్వం ఆడుతున్న నాటకం అని సంధి తిరుపతి రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఓకే తరగతి గదిలో ఎస్సీ ఎస్టీ బీసీ ఓసి విద్యార్థులు ఇప్పటివరకు చదువుకోవడం జరిగింది, కానీ రోహిత్ వేముల చట్టం వచ్చిన తర్వాత అగ్రవర్ణ విద్యార్థులు క్లాస్ రూమ్ లో ఒకే బెంచ్ లో కూర్చోవాలన్నా భయభ్రాంతులకు గురి అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ చట్టం ఎక్కువగా అగ్రవర్ణ విద్యార్థులపై అక్రమంగా కేసులు పెట్టి అగ్రవర్ణ విద్యార్థులను చదువుకు దూరం చేసే ప్రభావం చూపుతుంది. రోహిత్ వేముల చట్టం ద్వారా అగ్రవర్ణం విద్యార్థులను బ్లాక్ మెయిల్ చేసి లేనిపోని కేసుల్లో ఇరికించి చదవకుండా చేయాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర అని ఆయన అన్నారు. ముఖ్యంగా అగ్రవర్ణ అమ్మాయిలను టార్గెట్ గా చేసి వారికి నచ్చినట్టుగా ప్రవర్తించి బ్లాక్ మెయిల్ ద్వారా లొంగదీసుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ చట్టం ప్రభుత్వం అగ్రవర్ణాలపై ఒక పథకం ప్రకారం కుట్రలు పన్నుతుంది అగ్రవర్ణ ప్రజలను బతకకుండా చేస్తుందని అన్నారు. తాజాగా ఈ చట్టాన్ని రాష్ట్రంలో అమలు చేసేందుకు విధి విధానాలను రూపకల్పన క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. రెడ్డి సామాజిక వర్గం అనుకున్నది ఒక్కటి అయ్యింది ఒక్కటి, కక్షగట్టి రెడ్డి సామాజిక వర్గాన్ని అనుగదొక్కడం జరుగుతుంది. ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన ఈ ప్రభుత్వాన్ని వాళ్ళు తీసుకునే నిర్ణయాలను చట్టాల ద్వారానే ఎదుర్కొంటాం అని సంధి తిరుపతి రెడ్డి అన్నారు.




# మార్చి 31లోపు పన్నులు చెల్లించండి - లేకపోతే కఠిన చర్యలు.డిప్యూటీ కమిషనర్

### జల్‌పల్లిలో 15 షాపులు సీజ్

**(వై యాదగిరి, ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) మార్చి 25**

మహేశ్వరం నియోజకవర్గం. పరిధి బాలాపూర్ మండల కేంద్రంలోని జల్‌పల్లి సర్కిల్ పరిధిలో పన్నులు చెల్లించని బకాయిదారులపై అధికారులు కఠిన చర్యలు చేపట్టారు.బుధవారం డిప్యూటీ కమిషనర్ వెంకట్ రామ్ ఆదేశాల మేరకు,ఏఎంసీలు వినయ్ కుమార్,జ్యోతి ఆధ్వర్యంలో షాహీన్ నగర్,బిస్మిల్లా కాలనీ,బాబా నగర్ ప్రాంతాల్లో మొత్తం 15 దుకాణ సముదాయాలను సీజ్ చేశారు.పలు మార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ స్పందించకపోవడంతో ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.పన్నులు చెల్లించని వారిపై జిహెచ్ఎంసి చట్టం ప్రకారం మరింత కఠిన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ కమిషనర్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏరియా బిల్స్ కలెక్టర్లు రాములు,సురేష్,వినయ్,సిబ్బంది శ్రీశైలం,అలీమ్,నరేందర్,హరీష్,బాలకృష్ణ పాల్గొన్నారు.అలాగే,భవన యజమానులు మార్చి 31లోపు తమ పన్నులు చెల్లించి,బకాయిలపై 90 శాతం వడ్డీ మాఫీ పథకాన్ని వినియోగించుకోవాలని అధికారులు సూచించారు.

# టాప్-50లో 4 ఐఐటీలు.. క్యూఎస్ ర్యాంకింగ్స్‌లో జేఎన్‌యూ, బిట్స్ పిలానీ



గతంతో పోల్చితే 2026 క్యూఎస్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్‌లో భారతీయ విద్యా సంస్థలు సత్తాచాటాయి. వివిధ సబ్జెక్టుల్లో నాలుగు ఐఐటీలు, జేఎన్‌యూ, బిట్స్ పిలానీ మొదలైనవి టాప్–50లో చోటు దక్కించుకున్నాయి. బుధవారం విడుదలైన తాజా ర్యాంకింగ్స్ ప్రకారం, వివిధ సబ్జెక్టులు, విద్యా విభాగాల్లో విడుదలైన టాప్–50 జాబితాలో 2024లో మొత్తం 12 విద్యా సంస్థలు ర్యాంకింగ్స్‌ను అందుకోగా, తాజా గా ఆ సంఖ్య 27కు చేరుకుంది.



## సొంతింటి కల సాకారం చేసిన కాంగ్రెస్ సర్కార్ - ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం

**(వై యాదగిరి, ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) మార్చి 25**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం గంగారం గ్రామపంచాయతీ పరిధిలోని మైలార్ బాయి తండా,గంగారంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ కిచ్చెన్న లక్ష్మారెడ్డి హాజరై గృహప్రవేశాన్ని నిర్వహించారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల సొంతింటి కల నెరవేరుతోందని,ప్రభుత్వం ఇచ్చిన హామీలను కార్యరూపంలోకి తీసుకువస్తోందని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు ఆనందోత్సాహాలతో కిచ్చెన్నకి ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్,ఉప సర్పంచ్ మహేందర్,వార్డ్ సభ్యులు మునావత్ రవి,ఎం.లావణ్య, ఎం.పద్మ,ఎం.ధర్మ,ఎం.గోపి, ఎం.భాస్కర్,ఎం.శ్రీనివాస్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## భద్రాద్రి లో జరగనున్న శ్రీరామనవమి పట్టాభిషేకం ఉత్సవాలకు పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లు : ఎస్పీ రోహిత్ రాజు

**(భూక్య సందీప్, ప్రజాతీర్పు,భద్రాద్రి కొత్తగూడెం ) మార్చి 25**

ఈ నెల 27వ తారీకున భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం,మిథిలా స్టేడియంలో జరగనున్న రామనవమి మరియు మరుసటి రోజు 28న జరగనున్న పట్టాభిషేకం ఉత్సవాలకు పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లను పూర్తిచేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు బుధవారం భద్రాచలంలోని ఏఎస్పీ కార్యాలయంలో పోలీసు అధికారులతో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ అధికారులు,సిబ్బంది అందరూ తమకు కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వర్తించాలని సూచించారు.సెక్టార్ల వారీగా ఇన్చార్జ్ అధికారులు తమ క్రింది స్థాయి సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా ట్రాఫిక్ నియంత్రణ విషయంలో పటిష్టమైన ప్రణాళికతో ముందుకెళ్లాలని తెలిపారు.ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులకు పలు సూచనలు చేసారు.సుమారుగా 2000 మంది పోలీసులతో పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లను చేస్తున్నట్లు తెలియజేసారు.భక్తుల కొరకు పార్కింగ్ స్థలాలు,లడ్డూ కౌంటర్లు,సెక్టార్ల వివరాలను తెలియజేస్తూ జిల్లా పోలీసుల తరపున ప్రత్యేకంగా ఒక క్యూ ఆర్ కోడ్ ను, అదేవిదంగా ఆన్లైన్ లింకు ( ష్ట్రజూం://త్థుఖ్ఝుఅుఝుఎఅ. 4౦అస్త్రష్ట్రఝుఅ.ఎశీఎ/ ) ను రూపొందించడం జరిగిందని తెలిపారు.కావున భక్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని విజ్ఞప్తి చేశారు.



## లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**(రాజి రెడ్డి, ప్రజాతీర్పు కొప్పరప్పు) మార్చి 25**

మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల పోస్టర్ బుధవారం మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆవిష్కరించారు. ఏకశిలా గుట్టపై విరిసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు చైత్ర శుద్ధ సప్తమి నుండి బహుళ శుద్ధ సప్తమి వరకు ఈనెల 25వ తేదీ నుండి వచ్చే నెల 9 వరకు జరుగుతాయని జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌక్యరాలు జరగకుండా ఆయాసం సంబంధించిన శాఖల అధికారులు సమన్వయతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్,ముఖ్యస రత్నాకర్ రెడ్డి ఆలయ చైర్మన్ ప్రభాకర్, ఆలయ ప్రధాన పూజారి మధుసూదనాచారి పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## వృద్ధ దంపతులపై సుత్తితో దాడి.. 5 తులాల బంగారం దోపిడీ

సంఘటన స్థలాన్ని పరిశీలించిన అదనపు ఎస్పీ మహేందర్

**మెదక్, మార్చి 25 (ప్రజా తీర్పు)**



శంకరంపేట్ (ఆర్) పోలీస్ స్టేషన్ పరిధిలోని జంగరాయి గ్రామంలో మధ్యాహ్న సమయంలో దోపిడి ఘటన చోటుచేసుకుంది. గుర్తుతెలియని వ్యక్తి వృద్ధ దంపతులు అంజయ్య, సావిత్రి నివాసంలోకి ప్రవేశించి సుత్తితో దాడి చేసి, వారి వద్ద ఉన్న సుమారు 5 తులాల బంగారు ఆభరణాలను దోచుకుని బైక్‌పై పరారయ్యాడు. దాడిలో గాయపడిన దంపతులను స్థానికులు వెంటనే మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనపై సమాచారం అందుకున్న మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ సంఘటన స్థలాన్ని సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. దుండగులను గుర్తించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఘటనకు సంబంధించిన ఆధారాలను సేకరిస్తూ, నిందితులను త్వరలోనే అదుపులోకి తీసుకుంటామని పేర్కొన్నారు. అదనపు ఎస్పీ వెంట డియస్పి తూప్రాన్ నరేందర్ గౌడ్, సీఐ వెంకట రాజా గౌడ్, ఎసై నారాయణ గౌడ్, ఉన్నారు.

# అసెంబ్లీ ముట్టడి: రణరంగమైన హైదరాబాద్..





- గిరిజన గర్జనతో దద్దరిల్లిన సర్కార్!
- పోలీసుల ఆంక్షలను ఛేదించి దూసుకెళ్లిన లంబాడి పోరాట యోధులు!
- పోలీసుల పద్మవ్యూహాన్ని ఛేదించిన లంబాడి హక్కుల పోరాట సమితి సైన్యం..
- బారికేడ్లు బద్దలు.. తోపులాటలతో దడదడ!

**షాద్ నగర్, మార్చి26 (ప్రజా తీర్పు ప్రతినిధి):**

తమ న్యాయమైన హక్కుల సాధన కోసం లంబాడి హక్కుల పోరాట సమితి శంఖారావం పూరించింది. బుధ వారం పిలుపునిచ్చిన 'అసెంబ్లీ ముట్టడి' ఉప్పెనలా ఎగిసిపడింది.రాష్ట్రవ్యాప్తంగా వేలాదిగా తరలివచ్చిన గిరిజన బిడ్డల నినాదాలతో శాసనసభ పరిసరాలు మార్మోగాయి. పోలీసుల ఇనుప కంచెలు, భారీ బారికేడ్లను తుత్తునియలు చేస్తూ లంబాడి హక్కుల పోరాట సమితి కార్యకర్తలు అసెంబ్లీ వైపు దూసుకెళ్లడంతో గంటల తరబడి ఉద్రిక్తత చోటుచేసుకుంది. పోలీసులకు,కార్యకర్తలకు మధ్య జరిగిన పెనుగులాటలో అసెంబ్లీ ప్రాంగణం రణరంగాన్ని తలపించింది.

**హక్కుల కోసం పోరాటం: మూడవత్ రాంబాల్ నాయక్**

లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మూడవత్ రాంబాల్ నాయక్ నేతృత్వంలో సాగిన ఈ పోరాటంలో గిరిజన గళం గర్జించింది.ఈ సందర్భంగా రాంబాల్ నాయక్ మాట్లాడుతూ..ప్రభుత్వం గిరిజన హక్కులను కాలరాస్తోందని,ఓట్ల కోసం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుతోందని నిప్పులు చెరిగారు. "మా తండాల్లో మేమే రాజులం.. మా హక్కుల కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధం" అని హెచ్చరించారు.

**ప్రభుత్వం ముందు ఉంచిన డిమాండ్లు:**

చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్: గిరిజనుల ఆత్మగౌరవ ప్రతీకగా ప్రకటించిన చేవెళ్ల డిక్లరేషన్‌ను తక్షణమే ప్రభుత్వం అమలు చేయాలి. సేవాలాల్ మహారాజ్ దేవాలయం: సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ పేరుపైన 100 ఎకరాలు కేటాయించి సంత్ శ్రీ సేవలాల్ మహారాజ్,మేరామాయండి ( భవాని మత )మందిరాన్ని నిర్మించాలి.సేవలాల్ మహారాజ్ పేరు పైన యూనివర్సిటీ నిర్మించాలి. రెవెన్యూ గ్రామ పంచాయతీలు: కేవలం కాగితాల మీద కాకుండా, గిరిజన తండాలన్నింటినీ పూర్తిస్థాయి అధికారాలు కలిగిన రెవెన్యూ గ్రామ పంచాయతీలుగా గుర్తించి నిధులు కేటాయించాలి. అధికారిక సెలవు: సేవాలాల్ మహారాజ్ జయంతిని రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించి గిరిజన సంస్కృతిని గౌరవించాలి. ట్రై కార్ నిధులు మంజూరు చేయాలి గతంలో రిలీజ్ చేసిన కలెక్టర్ నిధులను తక్షణమే రిలీజ్ చేయాలని డిమాండ్ నేతల అరెస్టు.. కొనసాగుతున్న ఉద్రిక్తత: పోలీసులు ఎక్కడికక్కడ నిర్బంధించినా,చెక్ పోస్టులను దాటుకుంటూ అసెంబ్లీ గేట్ల వరకు చేరుకున్న నేతలను పోలీసులు బలవంతంగా ఈడ్చుకెళ్లి వాహనాల్లో ఎక్కించారు.గిరిజన నేతల అరెస్టులతో నగరం ఒక్కసారిగా అట్టుడికింది.ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే ఈ ఉద్యమం రాష్ట్రంలోని ప్రతి తండాకు వ్యాపిస్తుందని,సర్కార్ పతనం ఖాయమని లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి ప్రధాన కార్యదర్శి మోహన్ నాయక్, మోతిలాల్ నాయక్,కేశంపేట మండల అధ్యక్షులు రాజు నాయక్,జగన్ నాయక్, యూత్ విభాగం అధ్యక్షులు సంజు నాయక్,కార్యనిర్వాహక అధ్యక్షులు అయోధ్య శ్రీనివాస్,యువజన విభాగం ప్రధాన కార్యదర్శి పరశురాం నాయక్,శివా నాయక్,కేశంపేట్ నాయకులు శీను,కొత్తూరు మండల యువ నాయకులు నాగేష్ నాయక్,నరేష్ నాయక్,రాజు నాయక్ తదితర నాయకులు పోలీసుల లాఠీలకు ఎదురునిలిచి పోరాడారు.



## నిత్యావసర వస్తువుల పంపిణీలో పారదర్శకత, జవాబుదారీతనం అవసరం - కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్, మార్చి 25 (ప్రజా తీర్పు )**

బుధవారం కౌడిపల్లి మండలం లోని కొట్టాల, వెల్మకన్య గ్రామాల్లో చౌక ధరల దుకాణాలు ఆకస్మిక తనిఖీ చేశారు. మూడు నెలల రేషన్ పంపిణీ విషయంలో పారదర్శకత జవాబుదారుతనం పాటించాలని చెప్పారు.ఈ సందర్భంగా కలెక్టర్ స్టాక్ పరిశీలించి లబ్ధిదారులతో సంభాషించారు. చౌక ధరల దుకాణాలు సమర్థవంతంగా పనిచేయాలని లబ్ధిదారులు ఎటువంటి అసౌకర్యం లేకుండా ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్డులు కలిగిన ప్రతి కుటుంబానికి నిత్యావసర వస్తువుల పంపిణీ జరగాలని ఆయన ఆదేశించారు. లబ్ధిదారులు లేవనెత్తిన ఏవైనా సమస్యలు లేదా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. చౌక దుకాణాల పనితీరును పర్యవేక్షించడం, పిడీఎస్ ప్రయోజనాలు పారదర్శకంగా, సమర్థవంతంగా ఉద్దేశించిన లబ్ధిదారులకు చేరేలా చూడటం కోసం నిరంతర పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి నిత్యానంద్ , డిఎం సివిల్ సప్లై జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## సక్రమంగా నాణ్యమైన సన్న బియ్యం సరఫరా

**మెదక్, మార్చి 25 (ప్రజా తీర్పు)**



సక్రమంగా నాణ్యమైన సన్న బియ్యం సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. బుధవారం మెదక్ పట్టణంలో మార్కెట్ యార్డ్ దగ్గరగా ఉన్న ఎం ఎల్ ఎస్ పాయింట్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. ఎంఎల్ఎస్ పాయింట్ పరిధిలో పెండింగ్ ఉన్న రేషన్ షాపులకు బియ్యాన్ని త్వరగా సరఫరా చేయాలని కలెక్టర్ సూచించారు. ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద కలెక్టర్ స్టాక్ రిజిస్టర్, ఇష్యూ రిజిస్టర్, గూడ్స్ రిజిస్టర్ రికార్డులను, ఆన్‌లైన్ రికార్డులను, వెయిం గ్ యంత్రాల రిసిప్ట్‌లను పరిశీలించారు. మూడు నెలల బియ్యం సరఫరా గురించి కలెక్టర్ ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ జగదీష్,తహసీల్దార్ లక్ష్మణ్ బాబు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## లోటస్ పాండ్ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

- నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం
- పాఠశాల చైర్మన్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు

**జమ్మికుంట, మార్చి 25 (ప్రజాతీర్పు)**

జమ్మికుంట పట్టణంలో ని లోటస్ పాండ్ పాఠశాలలో యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు... ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల చైర్మన్ కరస్పాండెంట్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.. అనంతరం కరస్పాండెంట్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు మాట్లాడుతూ.. విద్య అనేది భవిష్యత్తుకు బలమైన పునాది అని, చిన్నారులలో మంచి విలువలు, క్రమశిక్షణ, జ్ఞానాన్ని పెంపొందించడంలో పాఠశాలల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. లోటస్ పాండ్ స్కూల్ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మంచి సంస్కారాలను అందిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్న విద్యాసంస్థగా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. విద్య అనేది భవిష్యత్తుకు బలమైన పునాది అని, చిన్నారులలో మంచి విలువలు, క్రమశిక్షణ, జ్ఞానాన్ని పెంపొందించడంలో పాఠశాలల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. గ్రాడ్యుయేషన్ సందర్భంగా విద్యార్థులు అందించిన నృత్యాలు, పాటలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రులను అలరించాయి. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన విద్యార్థులకు ప్రతీకగా గ్రాడ్యుయేషన్ గౌన్స్ ధరింపజేసి సర్టిఫికెట్లు అందజేసి వారి భవిష్యత్తు విద్య ప్రయాణం విజయవంతంగా సాగాలని అతిథులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉదయ్ కిరణ్, పిన్నకిల్ కోఆర్డినేటర్ రాజ్యలక్ష్మి, టీచర్లు కవిత, హైమవతి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు..

## చమురు 150 డాలర్లకు చేరితే ప్రపంచ మాంద్యమే

పశ్చిమాసియాలో ఏర్పడ్డ యుద్ధ సంక్షోభం ప్రపంచ ఆర్థిక వ్యవస్థనే దెబ్బతీస్తుందా? అంటే అవునని అంటున్నారు అసెట్ మేనేజ్‌మెంట్ దిగ్గజం, బ్లాక్‌రాక్ సీఈవో లారీ ఫింక్. యుద్ధ సంక్షోభం కారణంగా ఇప్పటికే చమురుకు కొరత ఏర్పడిందని, వాటి ధరలు కనుక 150 డాలర్లకు చేరితే ప్రపంచం ఆర్థిక మాంద్యంలోకి వెళ్తుందని ఆయన హెచ్చరించారు. భారీ చమురు ధరలతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ తీవ్ర పర్యవసానాలను ఎదుర్కొంటుందని ఒక అంతర్జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం తీవ్ర స్థాయిలో జరుగుతున్న పశ్చిమాసియా యుద్ధం అంతిమంగా ఎలాంటి ఫలితాన్ని ఇస్తుందనే దానిపై ఇప్పుడు ఒక అంచనాకు రావడం తొందరపాటే అవుతుందన్నారు.

# నకిలీ అల్లం-వెల్లుల్లి పేస్ట్ తయారీ ముఠా గుట్టురట్టు

- 70 క్వింటాళ్ల కల్తీ పేస్ట్, ప్రమాదకర రసాయనాలను టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం

**రాజేంద్రనగర్,మార్చి 25 (ప్రజాతీర్పు):**



నిబంధనలకు విరుద్ధంగా,అపరిశుభ్ర వాతావరణంలో రసాయనాలను ఉపయోగిస్తూ కల్తీ అల్లం-వెల్లుల్లి పేస్ట్ తయారు చేస్తున్న ముఠాపై టాస్ఫోర్స్ పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు.బుధవారం హైదరాబాద్ సిటీ కమిషనర్ టాస్క్ ఫోర్స్ (జూబ్లీహిల్స్ జోన్) బృందం,ఫుడ్ అడల్టరేషన్ (ఆహార కల్తీ నియంత్రణ) విభాగం అధికారులతో కలిసి అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎం.ఎం.పహాడీలోని "డెక్కన్ ట్రేడర్స్" గోడౌన్లపై ఆకస్మిక దాడులు నిర్వహించారు.ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించేలా అత్యంత అపరిశుభ్ర వాతావరణంలో నకిలీ అల్లం వెల్లుల్లి పేస్ట్ను తయారు చేస్తున్న సోహైల్ చరానియా (38),రహీమ్ చరానియా (36),అమిత్ చరానియా (35) లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ప్రమాదకరమైన పేస్ట్ను ప్లాస్టిక్ డబ్బాల్లో..నిందితులు ముగ్గురు కలిసి ఎం.ఎం.పహాడీలోని రెండు వేర్వేరు ప్రాంతాల్లో గోడౌన్లను నడుపుతున్నారు.తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు పొందేందుకు శాంటిక్ యాసిడ్,ఎసిటిక్ యాసిడ్,సింథటిక్ ఫుడ్ కలర్,వెల్లుల్లి పొట్టును కలిపి నకిలీ అల్లం వెల్లుల్లి పేస్ట్ను తయారు చేస్తున్నారు.పేస్ట్ తయారీని అత్యంత అపరిశుభ్రంగా,ఈగలు,దుమ్ము ధూళి మధ్య చేస్తున్నారు.తయారు చేసిన ప్రమాదకరమైన పేస్ట్ను ప్లాస్టిక్ డబ్బాల్లో నింపి,నగరంలోని హోల్సేల్ కిరాణా దుకాణాలకు,క్యాటరింగ్ సర్వీసులకు సరఫరా చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు.నిందితుల నుంచి 70 క్వింటాళ్లు అల్లం వెల్లుల్లి పేస్ట్,1 బాక్స్సింథటిక్ ఫుడ్ కలర్ ప్యాకెట్లు, శాంటిక్ యాసిడ్ టిన్ (40 లీటర్లు),ఆదిత్య బిర్లా కెమికల్స్ బాక్సను స్వాధీనం చేసుకున్నారు.ఈ దాడులు జూబ్లీహిల్స్ జోన్ టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ సిహెచ్.యదేందర్,సిబ్బంది అత్తాపూర్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించారు.అత్తాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సఫారీలదే టీ20 సిరీస్ ఆఖరి మ్యాచ్‌లో కివీస్ ఓటమి

స్టచర్చ్: టీ20 ప్రపంచకప్ ఫైనల్ పరాభవం అనంతరం స్వదేశంలో దక్షిణాఫ్రికాతో జరిగిన ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లోనూ న్యూజిలాండ్‌కు నిరాశ తప్పలేదు. సిరీస్ విజేతను నిర్ణయించే ఆఖరి టీ20లో సఫారీలు.. 33 పరుగుల తేడాతో కివీస్‌ను చిత్తుచేసి సిరీస్‌ను 3-2తో కైవసం చేసుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా.. 20 ఓవర్లకు 4 వికెట్లే కోల్పోయి 187 రన్స్ చేసింది. వికెట్ కీపర్ బ్యాటర్ కొనర్ ఎస్తర్‌హ్యూజన్ (33 బంతుల్లో 75, 5 ఫోర్లు, 6 సిక్సులు) విధ్వంసక ఇన్నింగ్స్‌కు తోడు హర్మన్ (39), మల్డర్ (31) రాణించారు. ఛేదనలో న్యూజిలాండ్ 20 ఓవర్లకు 154/8కే పరిమితమైంది. బెవాన్ జాకబ్స్ (36) టాప్ స్కోరర్. కొయెట్జ్, మల్డర్, బార్ట్‌మన్ తలా రెండు వికెట్లు తీసి సఫారీల గెలుపులో ముఖ్యపాత్ర పోషించారు.





## ఆ రూల్ వద్దు!

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో బీసీసీఐ 2023వ సీజన్‌లో ప్రవేశపెట్టి తీవ్ర చర్చనీయాంశమవుతున్న 'ఇంపాక్ట్ ప్లేయర్' నిబంధనపై మెజారిటీ కెప్టెన్లు అభ్యంతరం వ్యక్తం చేశారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తున్నది. ఈ మేరకు 19వ ఎడిషన్‌కు ముందు బీసీసీఐ.. ముంబైలో నిర్వహించిన 'కెప్టెన్సీ మీట్'లో ఎక్కువమంది సారథులు ఈ నిబంధనపై పెదవి విరిచినట్టు బోర్డు వర్గాలు తెలిపాయి. 'ఇంపాక్ట్ ప్లేయర్ నిబంధనపై బుధవారం బీసీసీఐ నిర్వహించిన కెప్టెన్సీ మీట్ సమావేశంలో వారి అభిప్రాయాలు చెప్పిన కెప్టెన్లలో ఎక్కువమంది దీనిపై అభ్యంతరాలు వ్యక్తం చేశారు. వారి అభిప్రాయమెలా ఉన్నా బీసీసీఐ ఈ నిబంధనను 2027 దాకా పొడిగించిన నేపథ్యంలో దానిని 20వ సీజన్ తర్వాతే సమీక్షించనుంది' అని ఐపీఎల్ ప్రతినిధి ఒకరు తెలిపారు. ఇంపాక్ట్ ప్లేయర్‌తో పాటు 'బాల్ ఛేంజ్', 'ట్రైనింగ్ గైడ్‌లైన్స్'పై చర్చ జరిగినట్టు తెలుస్తున్నది.

### ఎవరికీ నచ్చడం లేదు!

ఇంపాక్ట్ ప్లేయర్ నిబంధనపై ఇటీవల ఢిల్లీ క్యాపిటల్స్ సారథి అక్షర్ పటేల్ మట్లాడుతూ.. 'ఒక ఆల్‌రౌండర్‌గా ఈ రూల్‌కు నేను వ్యతిరేకం. కానీ నిబంధనలను పాటించాలి కావున పాటిస్తున్నాం' అని కుండబద్దలు కొట్టి మరోసారి దీనిపై చర్చకు తెరలేపాడు.



## ఆలిండియా పోలీస్ ఫుట్‌బాల్ టోర్నీ షురూ

గచ్చిబౌలి స్టేడియం వేదికగా బుధవారం 74వ బీఎన్ మల్లిక్ అఖిల భారత పోలీస్ ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ అట్టహాసంగా మొదలైంది. రాష్ట్ర గవర్నర్ శివ్‌ప్రతాప్ శుక్లా ముఖ్య అతిథిగా హాజరై టోర్నీని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ 'క్రీడలు కేవలం శారీరక ధృడత్వానికి కాకుండా వ్యక్తిత్వ వికాసానికి, క్రమశిక్షణకు, పోలీస్ విధులకు ప్రాణాధారం.తెలంగాణ పర్యాటకం. దేశం నలమూలల నుంచి వచ్చిన పోలీస్ సిబ్బంది..తమ యూనిఫామ్‌ను పక్కకు పెట్టి, జెర్సీల్లో ఆరోగ్యకరమైన పోటీ కోసం ఒక చోట చేరడం అసాధారణమైన విషయం. భవిష్యత్‌లో ఈ పోటీల్లో మహిళా పోలీసుల భాగస్వామ్యం పెరగాలి. యంగ్ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ వంటి కొత్త కార్యక్రమాలతో రాష్ట్రం ప్రపంచస్థాయి అథ్లెట్లకు కేంద్రం కానుంది' అని అన్నారు. ఈ కార్యక్రమంలో భారత మాజీ ఫుట్‌బాల్ కెప్టెన్ విక్టర్ అమల్‌రాజ్, స్టార్ ప్లేయర్ గుగులోతు సౌమ్య, డీజీపీ శివధర్‌రెడ్డి, పోలీస్ అకాడమీ డైరెక్టర్లు అభిలాష బిస్త్, అడిషనల్ డీజీపీలు సంజయ్‌కుమార్, అనిల్‌కుమార్, ఐజీ గజరావు భూపాల్, సైబరాబాద్ సీపీ రమేశ్, డీఐజీ అభిషేక్ మహంతి పాల్గొన్నారు.



## తమన్నా అందం రహస్యం ఇదే! 'టర్కోయిస్' రంగుతో క్యాజువల్ గ్లామర్


ఫ్యాషన్ అంటే కేవలం ఖరీదైన దుస్తులు మాత్రమే కాదు, మనం ఎంచుకునే చిన్న చిన్న యాక్సెసరీస్ కూడా మన రూపురేఖలను మార్చేస్తాయి. తమన్నా ప్రకారం, ఆభరణాలలో 'టర్కోయిస్' (ుబతీనబశీఱంవ – ఆకాశనీలం లేదా నీలి ఆకుపచ్చ) రంగును ఉపయోగించడం వల్ల ఒక రకమైన 'క్యాజువల్ గ్లామర్' వస్తుంది. బాలీవుడ్, టాలీవుడ్‌లో తనదైన స్టైల్ స్టేట్‌మెంట్‌తో ఎప్పుడూ వార్తల్లో నిలిచే నటి తమన్నా భాటియా. రెడ్ కార్పెట్ వేడుకలైనా లేదా సాధారణ విమానాశ్రయ ప్రయాణాలైనా, ఆమె ఎంతో హుందాతనంగా, ఆకర్షణీయంగా ఎలా కనిపిస్తారని చాలామంది ఆశ్చర్యపోతుంటారు. ఇటీవల సోషల్ మీడియా వేదికగా తన ఫ్యాషన్ రహస్యాన్ని వెల్లడించారు తమన్నా. ఒక చిన్న మార్పుతో సాధారణ లుక్‌ను కూడా ఎలా అద్భుతంగా మార్చుకోవచ్చో ఆమె వివరించారు.

### టర్కోయిస్ రంగు ప్రత్యేకత..

"టర్కోయిస్ అనేది శతాబ్దాలుగా ఆభరణాల ప్రేమికులను ఆకర్షిస్తున్న రంగు. వివిధ కాలాలు, సంస్కృతులలో ఈ రంగుకు ఒక ప్రత్యేకమైన ఆకర్షణ ఉంది. ఇది శక్తివంతంగా, ఆశాజనకంగా మరియు చూడగానే గుర్తించదగినదిగా ఉంటుంది," అని తమన్నా తన ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో పేర్కొన్నారు.

### తమన్నా స్టైల్ టిప్స్

అన్ని రకాల చర్మ ఛాయలకు : టర్కోయిస్ రంగులోని గొప్పతనం ఏంటంటే, ఇది ప్రతి చర్మ ఛాయ మీద అద్భుతంగా కనిపిస్తుంది. ఇది కేవలం తెల్లగా ఉన్నవారికే కాదు, అందరికీ నప్పుతుంది.



## ఆరోజే పెద్ది మాస్ ర్యాంపేజ్

రామ్‌చరణ్ రూరల్ స్పోర్ట్స్ డ్రామా 'పెద్ది' నిర్మాణం నుంచే భారీ హైప్‌ని క్రియేట్ చేస్తున్నది. బుచ్చిబాబు సానా దర్శకత్వంలో వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీష్ కిలారు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఏప్రిల్ 30న ప్రేక్షకుల ముందుకురానుంది. ఇప్పటికే విడుదలైన చికిరి చికిరి, రైరై రారా పాటలు ఛార్ట్‌బస్టర్స్‌గా నిలిచాయి. ఈ నేపథ్యంలో మేకర్స్ ఈ సినిమా గురించి బిగ్ అప్‌డేట్‌ను అందించారు. ఈ నెల 27న రామ్‌చరణ్ పుట్టినరోజుని పురస్కరించుకొని మాస్ ర్యాంపేజ్ పేరుతో గ్లింప్స్‌ని విడుదల చేయబోతున్నట్లు ప్రకటించారు.

## మరణానంతరం కూడా ప్రాణదాతగా నిలిచిన హెడ్ కానిస్టేబుల్, అభ్యుదయ కవి నల్లాల లక్ష్మీరాజం

( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మార్చి 25.



జగిత్యాల జిల్లా కోరుట్ల పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న అభ్యుదయ కవి నల్లాల లక్ష్మీరాజం ఆకస్మిక మరణం జిల్లా పోలీస్ శాఖకు తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. విధి నిర్వహణలోనే కాకుండా, మరణానంతరం కూడా తన అవయవాలను దానం చేసి మరో ఇద్దరికి ప్రాణదాతగా నిలిచిన ఆయన, పోలీస్ అంటే కేవలం రక్షణ మాత్రమే కాదు, మానవత్వానికి ప్రతీక అని మరోసారి చాటిచెప్పారు. ఇలాంటి దుఃఖ సమయంలో కూడా ఆయన భార్య శ్రీమతి రాధ గారు చూపిన ధైర్యం, తీసుకున్న గొప్ప నిర్ణయం సమాజానికి ఆదర్శప్రాయంగా నిలిచింది. భర్త మరణంతో పుట్టెడు శోకంలో ఉన్నప్పటికీ, ఆయన అవయవాలను దానం చేయాలని ఆమె తీసుకున్న నిర్ణయం అత్యంత ప్రశంసనీయమైనది. లక్ష్మీరాజం గారి రెండు కిడ్నీలను దానం చేయడం ద్వారా ఇద్దరు వ్యక్తులకు పునర్జన్మ లభించి, వారి కుటుంబాల్లో ఆనందం నింపింది. మరణించినా మరొకరి రూపంలో జీవించడం కంటే గొప్ప సాఫల్యం మరొకటి లేదని ఈ సంఘటన స్పష్టంగా తెలియజేస్తోంది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ లక్ష్మీరాజం మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన చేసిన అవయవ దానం సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు.



## గురుకుల ప్రవేశ పరీక్షలో శ్రీవిద్య పాఠశాల విద్యార్థులు ప్రతిభ

- గురుకుల ప్రవేశ పరీక్షలో శ్రీవిద్య పాఠశాల విద్యార్థుల ప్రభంజ.గురుకుల పాఠశాలకు 14మంది విద్యార్థుల ఎంపిక.

పాపన్నపేట /మెదక్, మార్చి 25 (ప్రజా తీర్పు):

పాపన్నపేట మండలం తెలంగాణ గురుకుల ప్రవేశ పరీక్షలో శ్రీ విద్య పాఠశాల విద్యార్థులు విజయ ఢంకా మోగించారు. పాఠశాల నుండి 15మంది విద్యార్థిని విద్యార్థులు ఫిబ్రవరి 22న ప్రవేశ పరీక్షలకు హాజరు కాగా రాష్ట్ర ప్రభుత్వ గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష రిజల్ట్స్ ప్రకటించడంతో శ్రీ విద్య పాఠశాల నుండి మొదటి విడత జాబితాలో 14మంది విద్యార్థిని విద్యార్థులు 5వ తరగతి ప్రవేశం కు అర్హత సాధించారు. కాగా పాఠశాల నుండి 15మంది విద్యార్థిని విద్యార్థులు ప్రవేశ పరీక్షలో పాల్గొని పరీక్ష వ్రాయగా 14మంది విద్యార్థులు ర్యాంకు సాధించడం కోసం కృషి చేసిన ఉపాధ్యాయులు దుర్గ. సునీత. అనురాధ. షీలా. విలాస్. జ్యోతిరాజ్ ప్రధాన్ లు పాఠశాల యాజమాన్యం,ప్రిన్సిపాల్ రవీందర్ గుప్తా, కరస్పాండెంట్ లు నిటలాక్షప్ప. సుమన్, లు అభినందించారు. ప్రతి ఏటా తెలంగాణ గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష లలో ఇలాంటి ఫలితాలు పునరావృతం కావడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## గ్యాస్ కొరతపై ప్రభుత్వాల వైఖరి ఏంటి?

- ప్రజలను మభ్యపెట్టడం మానుకోవాలి
- గ్యాస్ లేదు.. గ్యారంటీలు లేవు..
- స్వార్థ రాజకీయాల కోసమే ప్రజలకు ఇబ్బందులు
- బిఆర్ఎస్ నాయకుడు టి. సంతోష్ కుమార్

(కుమారస్వామి, ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) మార్చి25



జగిత్యాల జిల్లాలో గత కొద్ది రోజులుగా నెలకొన్న గ్యాస్ కొరతపై అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నాయని బిఆర్ఎస్ నాయకులు టి. సంతోష్ కుమార్ మండిపడ్డారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ప్రభుత్వాలు చూపిస్తున్న నిర్లక్ష్యంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ?ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ గ్యాస్ కొరత లేదని కేంద్ర ప్రభుత్వం చెబుతుంటే, కొరత ఉందని రాష్ట్ర ప్రభుత్వం అంటోందని.. ఈ ఇద్దరి మాటల మధ్య సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన విమర్శించారు. ?కేవలం స్వార్థ రాజకీయాల కోసమే గ్యాస్ సరఫరాలో జాప్యం చేస్తున్నారని, ఆరు గ్యారంటీల అమలు విషయంలోనూ ప్రజలను మభ్యపెడుతున్నారని దుయ్యబట్టారు. ప్రభుత్వ పథకాల విషయంలో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే రానున్న రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ?తెలంగాణ ప్రజల దురదృష్టవశాత్తూ ప్రభుత్వాలు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నాయని, ఇప్పటికైనా గ్యాస్ సమస్యపై స్పష్టతనిచ్చి సరఫరాను పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో కార్తీక్



ప్రముఖ క్రికెటర్ దినేశ్ కార్తీక్‌పై తమకు ఉన్న అభిమానాన్ని చెన్నైకి చెందిన అమృత విద్యా సంస్థల విద్యార్థులు వినూత్నంగా చాటుకున్నారు. జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో వార్షిక క్రీడోత్సవంలో భాగంగా కార్తీక్ జెర్సీ నంబర్ 19 ఆకారంలో భారీ మానవహారాన్ని ఏర్పాటు చేశారు. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ, కర్ణాటక రాష్ట్రాల నుంచి దాదాపు 3 వేల మంది విద్యార్థులు ఇందులో పాల్గొన్నారు. ఈ వినూత్న కార్యక్రమం ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌తో పాటు ఆసియా బుక్‌లో చోటు లభించింది.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020